RIYA FOUNDATION CHARITABLE TRUST

(PRGI) NO APTEL : 2023/89019

# ఇన్నర్ వ్యూ

తెలుగు దిన పత్రిక INNER VIEW TELUGU DAILY

సంపుటి :02 సంచిక : 72 పేజీలు : 8 సంపాదకులు : ములకలపల్లి రాజు (ఎం.డి. రాజు) ప్రచురణ : అనకాపల్లి గురువారం, 4 డిసెంబర్ 2025 వెల : 8/- రూ॥

VOLUME: 02 ISSUE : 72 PAGES: 8 EDITOR: MULAKALAPALLI RAJU( M.D. RAJU) PUBLISHED: ANAKAPALLI THURSDAY 4 December 2025 PRICE : 8/- RS

Published From : Anakapalli, Circulated by Srikakulam, Vizianagaram, Manyam Dist, Visakhapatnam, Alluri seetaramaraju Dist

## అది డెత్ వారెంటే

### సోనియాగాంధీ తీవ్ర వ్యాఖ్యలు




న్యూస్ డెస్క్, ఇన్నర్ వ్యూ

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. ఆరావళి పర్వతాల భౌగోళిక స్వరూపాన్ని మార్చేలా తీసుకుంటున్న చర్యలు డెత్ వారెంటేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. వంద మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చంటూ ఆరావళి పర్వతాల విషయంలో కేంద్ర పర్యాటక శాఖ కొత్త మార్పులు తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలోనే సోనియాగాంధీ ఓ జాతీయ మీడియా సంస్థకు రాసిన కథనంలో ఆందోళన వ్యక్తంచేశారు. ఆ కథనంలోని కొన్ని లైన్స్‌ను కాంగ్రెస్ షేర్ చేసింది. "గుజరాత్, రాజస్థాన్, హరియాణాల్లో విస్తరించి ఉన్న ఈ పర్వతాలది దేశ చరిత్ర, భౌగోళిక స్వరూపంలో కీలక పాత్ర. అక్రమ మైనింగ్ వల్ల ఇప్పటికే వాటి సహజ సంపద తరిగిపోతుండగా.. మోదీ ప్రభుత్వం వాటికి డెత్ వారెంట్ ఇచ్చింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో

తరువాయి 2లో..

## నల్ల సముద్రంలో పెరుగుతున్న ఉద్రిక్తత...

- ఉక్రెయిన్ కు పుతిన్ సీరియస్ వార్నింగ్
- నల్ల సముద్రంలో రష్యా ట్యాంకర్లపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు
- దాడులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధ్యక్షుడు పుతిన్
- ఉక్రెయిన్‌కు సముద్ర మార్గాన్ని పూర్తిగా మూసివేస్తామని హెచ్చరిక



న్యూస్ డెస్క్, ఇన్నర్ వ్యూ

నల్ల సముద్రంలో రష్యాకు చెందిన ఆయిల్ ట్యాంకర్లపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు తీవ్రతరం చేయడంతో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులకు ముగింపు పలకాలంటే ఉక్రెయిన్‌కు సముద్రంతో సంబంధాలు లేకుండా చేయడమే ఏకైక మార్గమని ఆయన స్పష్టం చేశారు. టెలివిజన్‌లో

తరువాయి 2లో..

## గ్రామస్థాయిలో ఐదుగురితో జనసేన కమిటీలు: పవన్



అమరావతి, ఇన్నర్ వ్యూ

పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు అభివృద్ధి కార్యక్రమాల్లో జనసేన నేతలు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. తమ ప్రాంత అభివృద్ధి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకెళ్దామని పవన్ దిశానిర్దేశం చేశారు. జనసేన

తరువాయి 2లో..

## వ్యవసాయ బలోపేతానికి పంచసూత్రాలు..

# గత పాలనను సరిదిద్దుతాం..

- 'రైతన్నా.. మీ కోసం' సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం
- అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించిన సీఎం
- సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రోడ్లపై గుంతలు ఉండవని వెల్లడి
- ఏపీ వ్యవసాయ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న చంద్రబాబు



అమరావతి, ఇన్నర్ వ్యూ

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి, రైతు ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం 'పంచసూత్రాల'ను అమలు చేస్తున్నామని, ప్రతి రైతు వీటిని ఆచరించి లబ్ధి పొందాలని పిలుపునిచ్చారు. 'రైతన్నా... మీ కోసం' సభలో ప్రసంగించిన ఆయన, గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రం అన్ని రంగాల్లో విధ్వంసానికి గురైందని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. గత ఐదేళ్లలో జరిగిన భూ అవకతవకలను, ల్యాండ్ గోల్మాల్‌ను సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించానని చంద్రబాబు తెలిపారు. తమకు నచ్చిన భూములు ఇవ్వని వారిని 22-ఏ జాబితాలో పెట్టి వేధించారని, వాటన్నింటినీ చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని

తరువాయి 2లో..

## వలసలపై ఆంక్షలు.. ఆ దేశాలకే నష్టం: జైశంకర్



న్యూస్ డెస్క్, ఇన్నర్ వ్యూ

అమెరికా, ఐరోపా దేశాల్లో వలసల ఆంక్షలపై విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే.. వాటి సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందన్నారు. చివరకు ఆ దేశాలే నష్టపోతాయని హెచ్చరించారు. దిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈమేరకు మాట్లాడారు. చాలా సందర్భాల్లో వాళ్లే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. "నైపుణ్యం కలిగిన

తరువాయి 2లో..

## పైలట్ల భద్రతలో కీలక ముందడుగు..

- డీఆర్డీఓ ఎస్కేప్ సిస్టమ్ ప్రయోగం సక్సెస్
- యుద్ధ విమానాల ఎస్కేప్ సిస్టమ్‌ను విజయవంతంగా పరీక్షించిన డీఆర్డీఓ
- చండీగఢ్‌లోని రైల్ ట్రాక్ రాకెట్ స్లైడ్ ఫెసిలిటీలో ఈ ప్రయోగం
- భారత వైమానిక దళ పైలట్ల భద్రతకు అత్యంత కీలకమైన వ్యవస్థ ఇది
- ఈ టెక్నాలజీతో అగ్రదేశాల సరసన చేరిన భారత్




న్యూస్ డెస్క్, ఇన్నర్ వ్యూ

భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) మరో కీలక విజయాన్ని సాధించింది. యుద్ధ విమానాల్లో అత్యవసర పరిస్థితుల్లో పైలట్ ప్రాణాలను కాపాడే ఎస్కేప్ సిస్టమ్‌ను విజయవంతంగా పరీక్షించింది. భారత వైమానిక దళ పైలట్ల భద్రతను మరింత పటిష్ఠం చేసే ఈ పరీక్ష, దేశీయ రక్షణ పరిజ్ఞానంలో ఒక మైలురాయిగా నిలిచింది. ఈ విజయంతో, ఇలాంటి సంక్లిష్టమైన పరీక్షా సామర్థ్యం

తరువాయి 2లో..

## బెంగాల్‌లో ఎస్ఐఆర్..

# మోదీ కీలక వ్యాఖ్యలు



న్యూస్ డెస్క్, ఇన్నర్ వ్యూ

పశ్చిమబెంగాల్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాని నిర్వహణపై బెంగాల్‌కు చెందిన భాజపా ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారు. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అలాగే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ సూచించారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్,

తరువాయి 2లో..

## రాజధానిలో 30 శాతం గ్రీనరీకి అధిక ప్రాధాన్యం

*మంత్రి నారాయణ*



అమరావతి, ఇన్నర్ వ్యూ

రాజధాని అమరావతిలో 30 శాతం గ్రీనరీకి అధిక ప్రాధాన్యమిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ తెలిపారు. 133.3 కి.మీ పరిధిలో ప్లాంటేషన్ ప్రణాళిక రూపొందించినట్లు ఆయన వివరించారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. "రాజధాని పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం. శాఖమూరు,

తరువాయి 2లో..

## ఎడిటోరియల్

### చరిత్రలో మోడీని

# మర్చిపోరంతే!

మెరుపులు ఎన్ని సాధించినా..కొన్ని మరకలు వాటిని మాత్రం ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంటాయి. ఎంతటి తెల్ల వస్త్రమైనా సరే.. చిన్నపాటి మరకను ప్రత్యేకంగా.. హైలెట్ అయ్యేలా చేస్తుంది. స్వతంత్ర్య భారతంలో అరుదైన పాలనా విషయానికి వస్తే సమకాలీన కాలంలో తిరుగులేని రికార్డును క్రియేట్ చేసినోళ్లలో ప్రధానమంత్రి మోడీనే కనిపిస్తారు. ముచ్చటగా మూడుసార్లు ప్రధానమంత్రిగా బాధ్యతల్ని నిర్వహిస్తున్న ఆయన.. తన ప్రభుత్వ హయాంలో రెండు మరకల్లాంటి ఘటనల్ని నమోదు చేసుకున్నారు. అందులో ఒకటి పెట్రోల్ అయితే రెండోది రూపాయి మారక విలువ. విచిత్రంగా ఈ రెండు అంశాలు సంపన్నుడి మొదలు సామాన్యుడి వరకు అందరూ ప్రభావితం అయ్యేవే. క్రూడాయిల్ ధర గరిష్ఠంగా నమోదైన వేళలోనూ నాటి ప్రభుత్వాలు పెట్రోల్.. డీజిల్ ధరల విషయంలో ఆచితూచి అన్నట్లుగా వ్యవహరించేవి. కానీ.. మోడీ సర్కారు మాత్రం అలాంటి మొహమాటాలకు పోలేదు. క్రూడాయిల్ ధరలు కనిష్ఠంగా ఉన్న రోజుల్లోనూ ధరలు తగ్గని పరిస్థితి. లీటరు పెట్రోల్ ధర వందరూపాయిల మార్కును టచ్ చేసింది 2021 ఫిబ్రవరి 17న. అది కూడా రాజస్థాన్ లోని శ్రీగంగానగర్ పట్టణంలో. దీనికి కారణం.. పెట్రోల్, డీజిల్ ధరల విషయానికి వస్తే ఆయా రాష్ట్రాలు అనుసరించే రాష్ట్ర పన్నుల (వ్యాట్) ఆధారంగా అన్నది తెలిసిందే. రాజస్థాన్ లోని శ్రీగంగానగర్ లో పెట్రోల్ లీటరు ధర రూ.100 చేరుకున్న తర్వాత దేశంలోని నాలుగు ప్రధాన మెట్రో నగరాలైన ముంబయిలో (మే 29, 2021), చెన్నైలో (జులై 2, 2021), ఢిల్లీ.. కోల్ కతాలలో 2021 జులై నాటికి రూ.100 మార్కును టచ్ చేసింది. లీటరు పెట్రోల్ రూ.100 చేరుకోవటానికి ముందు రూ.75 మార్క్ ను 2018 మేలో టచ్ చేస్తే.. రూ.90 మార్కును 2021 ఫిబ్రవరి వరకు పట్టింది. అంటే లీటరు పెట్రోల్ రూ.75 నుంచి రూ.90 చేరుకోవటానికి సుమారు 2 సంవత్సరాల 9 నెలలు పట్టింది. అదే సమయంలో లీటరు పెట్రోల్ రూ.90 నుంచి రూ.100 చేరుకున్న వైనం చూస్తే.. 2021 ఫిబ్రవరిలో రూ.90గా ఉన్న లీటరు పెట్రోల్.. 2022 మార్చి నాటికి రూ.100 మార్కును టచ్ చేసింది. అంటే రూ.90 నుంచి రూ.100 చేరుకోటానికి ఒక ఏడాది ఒక నెల పట్టింది. సింపుల్ గా చెప్పాలంటే 13 నెలల సమయం తీసుకుంది. పెట్రోల్ సంగతి ఇలా ఉంటే డాలర్ తో రూపాయి మారకం విలువను తీసుకుంటే.. అంతకంతకూ బక్కచిక్కిపోతున్న రూపాయి కనిపిస్తుంది. డాలర్ తో రూపాయి మారకం విలువ తొలిసారి రూ.50 మార్కును టచ్ చేసింది 2008లో. ప్రపంచ ఆర్థిక సంక్షోభ వేళలో డాలర్ తో రూపాయి మారకం విలువ భారీగా పడిపోయి తొలిసారి రూ.50కు చేరుకుంది. ఆ తర్వాత కిందకు పైకి లేవటం.. పడిపోవటం లాంటివి జరిగి 2011-12 నాటికి రూపాయి విలువ మళ్లీ పడిపోయి 2012 ప్రారంభంలో రూ.50 మార్కును స్థిరంగా దాటేసింది. అలా పడటం మొదలైన రూపాయి ఒక అమెరికన్ డాలర్ కు రూ.75 మార్కు పడిపోవటానికి దాదాపు ఎనిమిదేళ్ల వరకు పట్టిందని చెప్పాలి. తొలిసారి రూ.75 మార్కుకు కొవిడ్ వేళలో చోటు చేసుకుంది. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి కారణంగా 2020 మార్చిలో రూ.75 మార్కును చట్ చేసింది. రూ.50 నుంచి రూ.75 చేరుకోటానికి అంటే రూ.25 పడిపోవటానికి సుమారు పదేళ్ల సమయం తీసుకుంది. ఇక.. రూ.75 నుంచి రూ.90 చేరుకోటానికి మాత్రం ఐదేళ్ల సమయం తీసుకుంది. తాజాగా ఒక డాలర్ తో రూపాయి మారకం విలువ రూ.90 మార్కును టచ్ చేసి.. రూపాయి జీవితకాలం కనిష్ఠాన్ని నమోదు చేసింది. ఇలాంటి వేళలోనే డాలర్ తో రూపాయి మారకం విలువ రూ.100 మార్కును చేరుకుంటుందా? ఆ పరిస్థితి ఎప్పటికి ఏర్పడుతుందన్న ఆలోచనలు మొదలవుతాయి. అయితే.. రూ.90 మార్కును టచ్ చేసిన వేళ.. రూపాయి మరింత బక్కచిక్కకుండా ఉండేందుకు ఆర్ బీఐ చర్యలు తీసుకోవటంతో పాటు.. వేగంగా పడిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకునే వీలుందని మాత్రం చెప్పక తప్పదు. ఆర్థిక రంగ నిపుణుల అంచనా ప్రకారం వచ్చే ఏడాది (2026)లో డాలర్ తో రూపాయి మారకం విలువ రూ.92 వరకు చేరుకోవచ్చునిన చెబుతున్నారు. మరి.. వంద మాటేమిటి? అంటే.. కనీసం 2030 వరకు సమయం తీసుకుంటుందని చెబుతున్నారు. అనూహ్య రీతిలో ఏమైనా ప్రపంచ ఆర్థిక సంక్షోభం లాంటివి.. దేశీయ ఆర్థిక వ్యవస్థలో అనూహ్యమైన ప్రతికూల పరిణామాలు చోటు చేసుకుంటే తప్పించి వందకు చేరుకోవటానికి మాత్రం 2030 వరకు టైం తీసుకుంటుందని చెప్పక తప్పదు. మోడీ సర్కారు 2029 మే వరకు అధికారంలో ఉంటుంది. మరి.. ఆయన హయాంలోనే వందను టచ్ అయితే మాత్రం పెట్రోల్.. రూపాయి మారకం విలువలో సెంచరీ దాటేసిన మరక మాత్రం ఆయన మూటగట్టుకోవటం ఖాయమని చెప్పక తప్పదు.

### వ్యవసాయ బలోపేతానికి పంచసూత్రాలు..

# గత పాలనను సరిదిద్దుతాం..

హామీ ఇచ్చారు. నాటి ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని, పవన్ కల్యాణ్, బీజేపీతో కలిసి కూటమి ఏర్పడిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, దీపం-2.0 కింద మూడు ఉచిత సిలిండర్లు వంటి పథకాలను వివరించారు. సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రోడ్లపై ఒక్క గుంత కూడా లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. వ్యవసాయమే రాష్ట్రానికి బలమని, పోలవరం పూర్తిచేసి, నదుల అనుసంధానం ద్వారా ప్రతి పొలానికి నీరందిస్తామని చెప్పారు. మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రైతులు పంటల సరళిని మార్చుకోవాలని, అంతర పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఏపీ వ్యవసాయ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

### పైలట్ల భద్రతలో

# కీలక ముందడుగు..

కలిగిన అగ్రదేశాల సరసన భారత్ చేరింది. చండీగఢ్‌లోని టెర్మినల్ బాలిస్టిక్స్ రీసెర్చ్ ల్యాబ్ ఆధ్వర్యంలోని రైల్ ట్రాక్ రాకెట్ స్లెడ్ కేంద్రంలో ఈ డైనమిక్ పరీక్షను నిర్వహించారు. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సహకారంతో ఈ ప్రయోగం జరిగింది. ఇందులో భాగంగా, విమానం పైకప్పు (కానోపీ) వేరుపడటం, పైలట్‌ను బయటకు పంపే క్రమం, అతను సురక్షితంగా కిందకు చేరే విధానం వంటి కీలక అంశాలను ధ్రువీకరించారు. ఈ పరీక్ష కోసం తేజస్ యుద్ధ విమానం ముందు భాగాన్ని పోలిన ఒక డ్యుయల్ స్లెడ్ వ్యవస్థను ఉపయోగించారు. రాకెట్ మోటార్ల సహాయంతో దీనికి నియంత్రిత వేగాన్ని అందించి, వాస్తవ పరిస్థితులను సృష్టించారు. పైలట్ స్థానంలో ప్రత్యేక సెన్సార్లు అమర్చిన 'ఆంత్రోపోమార్ఫిక్ టెస్ట్ డమ్మీ'ని ఉంచి, ప్రమాద సమయంలో పైలట్‌పై పడే ఒత్తిడి, వేగాన్ని నమోదు చేశారు. ఈ మొత్తం ప్రక్రియను హై-స్పీడ్ కెమెరాలు చిత్రీకరించాయి. స్టాటిక్ టెస్టులతో పోలిస్తే ఇలాంటి డైనమిక్ పరీక్షలు చాలా క్లిష్టమైనవి కావడం గమనార్హం.

### బెంగాల్‌లో ఎస్ఐఆర్..

# మోదీ కీలక వ్యాఖ్యలు

ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండా.. విపక్షాల ట్రాప్‌లో చిక్కవద్దని బెంగాల్ భాజపా ఎంపీలకు హితబోధ చేశారు. అంతేగాకుండా ఆ రాష్ట్రంలో భాజపా ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని గుర్తుచేశారు. 2021లో ఆ సంఖ్య 65కు చేరింది. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలతో పేర్కొన్నారు. కాగా.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందన వచ్చింది. ఇదిలాఉంటే.. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'భాజపా కమిషన్'గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఎన్ని కేంద్ర సంస్థలను రాష్ట్రంలోకి తీసుకువచ్చినా.. ఎంత ఖర్చుపెట్టినా తనను రాజకీయపరంగా ఓడించలేరని గతంలో విరుచుకుపడ్డారు. "మీరు నన్ను లక్ష్యంగా చేసుకుని బెంగాల్‌లో రాజకీయంగా దెబ్బకొట్టాలని చూస్తే... దేశవ్యాప్తంగా మీ పార్టీ పునాదులను కదిలిస్తా. గాయపడిన పులి మరింత ప్రమాదకరమైనది" అని భాజపాపై ధ్వజమెత్తారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితా బయటకు వచ్చిన తర్వాత.. ఈసీ, భాజపా సృష్టించిన గందరగోళాన్ని ప్రజలు గుర్తిస్తారని తెలిపారు. ఈ ఎస్ఐఆర్‌ను ఈ ప్రక్రియను రెండు, మూడేళ్లపాటు నిర్వహిస్తే సహకరిస్తామని చెప్పారు.

## ఘనంగా మనం దినపత్రిక చీఫ్ బ్యూరో తిలక్ జన్మదిన వేడుకలు



విశాఖపట్నం:డిసెంబర్ 3(ఇన్నర్ వ్యూ ప్రధాన ప్రతినిధి)

సంచలన కథనాలు ప్రచురిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పునాదిగా మారి ప్రజలకు వెన్నంటే ఉండే మనం దినపత్రిక చీఫ్ బ్యూరో తిలక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెన్నెల ఫిన్ మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీఈవో ద్వారపురెడ్డి వెంకట మాధవ్ కృష్ణా.ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఫిన్ నీడ్స్ మేనేజర్ మంచాల దివాకర్ రావు. ఎండి రాజు, జి రాజు , ఎస్.కె కుదా భాష,పలక మణికంత, పిఎస్ సుధీర్ లు పాల్గొని కేక్ కట్ చేసి తిలక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాత్రికేయ రంగానికి విశేష సేవలు అందిస్తూ సంచలన కథనాలు ప్రసరిస్తూ అవినీతి అక్రమాలను బట్టబయలు చేస్తూ, చీకటి సామ్రాజ్యాన్ని ఎండగట్టి అవినీతి అక్రమార్కుల గుండెల్లో సింహంలా మారిన తిలక్ను పలువురు అభినందించారు. నేటి తరుణంలో కొత్తగా పాత్రికేయ రంగంలో అడుగుతున్నా ప్రతి ఒక్కరూ తిలక్ అడుగుజాడల్లో నడవాలని ప్రజా సమస్యల పరిష్కారానికి పునాదులు వేయాలని ఆకాంక్షించారు.




## విద్యార్థులపట్ల రక్షకుడు దేవుడు గౌరీదేవిపేట రక్షకుడు పవన్ కుమార్



యటపాక ఇన్నర్ వ్యూ

యటపాక మండలపరిధిలోని గౌరీదేవిపేట పంచాయతీ గన్నేరుకొయ్యలపాడు ఎస్సి బాలుర వసతి గృహం లో వార్డెన్(రక్షకుడు) గా పని చేస్తున్న పవన్ కుమార్ గన్నేరుకొయ్యలపాడు గ్రామంలో వసతి గృహం ఏర్పాటు అయి సుమారు 30 సంవత్సరాలు కానీ ఈ వసతి గృహానికి ఎంతో మంది వార్డెన్ గా వచ్చి వెళ్లారు కానీ ఇటువంటి రక్షకుడు ఇంతవరకు చూడలేదు అని అన్ని గ్రామాల తల్లిదండ్రులు అంటున్నారు రక్షకుడు మా పిల్లల్ని వారి పిల్లలగా చూచుచుండగా ఉదయం వేరు వేరు టిఫిన్స్ అతని పుట్టిన రోజు కూడా వసతి గృహంలో చేసుకుంటూ విద్యార్థులకు కేక్ తినిపించు చున్నారు ప్రతి రోజు ట్యూషన్స్ చెప్పించు చున్నారు ఈ సందర్భంగా వార్డెన్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువు కొని మంచి ఉన్నత స్థాయి లో ఉండాలని మన వసతి గృహానికి మంచి పేరు తీసుకుని రావాలని 550 మార్కులు వచ్చిన వారికి నా స్నేహితుడు విలేకరి 1016 మరియు విలేకరి బావ గారు అయినటువంటి పోలీస్ ప్రసాద్ 10000 రూపాయలు ఇస్తాను అని జిల్లా పరిషత్ పాఠశాల లో క్లాస్ చెప్పేటప్పుడు అనౌన్స్ చేశారు కావున మీరు మంచిగా చదివి ఆ మెమోంటో తీసుకోవాలి అని అన్నారు.

## మొదటి పేజీ తరువాయి

### వలసలపై ఆంక్షలు..

## ఆ దేశాలకే నష్టం: జైశంకర్

ఉద్యోగుల రాకపోకలకు, ఈ సంక్షోభానికి ఎటువంటి సంబంధం లేదు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే.. అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే. గత రెండు దశాబ్దాల్లో ఉద్దేశపూర్వకంగా, అన్ని తెలిసే తమ వ్యాపారాలను విదేశాలకు విస్తరించాయి. ఇది వారి వ్యూహం. కాబట్టి.. ఈ సమస్యలకు స్వయంగా పరిష్కార మార్గాలు కనుగొనాలి. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలనేవి ఇరుపక్షాలకు ప్రయోజనమని పాశ్చాత్య దేశాలు గుర్తించాలి. ఒకవేళ పెద్దఎత్తున ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి. ప్రపంచం అధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ.. నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుంది. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదు" అని జైశంకర్ పేర్కొన్నారు. ఈ ఒత్తిళ్లను సమతుల్యం చేసుకునేందుకు పాశ్చాత్య దేశాలు చివరకు ఓ మార్గాన్ని కనుగొంటాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

### రాజధానిలో 30 శాతం

## గ్రీనరీకి అధిక ప్రాధాన్యం

కృష్ణాయపాలెం, నీరుకొండలో గ్రీన్ అండ్ బ్లూ కాన్సెప్ట్‌కు ప్రణాళిక రూపొందించాం. జనవరి నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తిచేస్తాం. సీజన్‌లో వచ్చే ఫ్లవర్స్ ప్రకారం బ్యూటిఫికేషన్ ఉంటుంది. 22 రోడ్లలో రెండువైపులా బఫర్ జోన్‌లో గ్రీనరీ అభివృద్ధి జరుగుతుంది. రాజధాని రైతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. 29 గ్రామాల పరిధిలో భూసమీకరణకు రైతులకు ఇవాళ్టికీ విజ్ఞప్తి చేస్తున్నాం. రైతులు ముందుకు రాకుంటే భూసేకరణకు వెళ్తాం. సీఆర్డీఏ కార్యాలయంలోనే రైతుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం" అని నారాయణ తెలిపారు.

## నల్ల సముద్రంలో పెరుగుతున్న ఉద్రిక్తత...

దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన పుతిన్, ఈ పైరసీ దాడులను (సముద్రపు దాడులు) అరికట్టడానికి కఠిన చర్యలు తప్పవని ఉక్రెయిన్‌ను హెచ్చరించారు. అయితే, ఉక్రెయిన్‌కు సముద్ర మార్గాన్ని ఏ విధంగా మూసివేయనున్నారనే వివరాలను పుతిన్ వెల్లడించలేదు. ఉక్రెయిన్ నౌకలపై దాడులను మరింత ఉద్ధృతం చేస్తామని, కీవ్‌కు సాయం చేస్తున్న దేశాల ట్యాంకర్లపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే రష్యా సేనలు ఉక్రెయిన్‌లోని దక్షిణ, తూర్పు ప్రాంతాలను ఆక్రమించుకున్నప్పటికీ, ఒడెస్సా వంటి కీలకమైన పోర్టులు ఇంకా కీవ్ నియంత్రణలోనే ఉన్నాయి. మంగళవారం తుర్కియే తీరంలో రష్యా జెండాతో వెళ్తున్న ఓ ఆయిల్ ట్యాంకర్‌పై డ్రోన్ దాడి జరిగింది. ఈ ఘటనలో 13 మంది సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. గత శనివారం కూడా రెండు రష్యన్ ట్యాంకర్లను ఉక్రెయిన్ లక్ష్యంగా చేసుకుంది. రష్యా పోర్టుల నుంచి చమురు రవాణా చేస్తున్న ఈ "షాడో ఫ్లీట్" నౌకల ద్వారానే యుద్ధానికి అవసరమైన నిధులు భారీగా సమకూరుతున్నాయని ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే పుతిన్ నుంచి ఈ తీవ్ర హెచ్చరికలు వెలువడ్డాయి.

## అది డెత్ వారెంటే

మైనింగ్‌కు అనుమతించింది. ఇది మైనర్లు, మాఫియాకు బహిరంగ ఆహ్వానం. ప్రభుత్వ విధానాల్లో పర్యావరణంపై నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం. ఇది వన్యప్రాణుల రక్షణ చట్టాన్ని (1972) ఉల్లంఘించడమే అవుతుంది. వెంటనే ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి" అని సోనియా డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకువచ్చిన మార్పులను అంగీకరించిన సుప్రీంకోర్టు.. అక్రమ మైనింగ్‌ను నిరోధించేందుకు తీసుకోవలసిన చర్యలపై చేసిన సిఫారసుల్ని పరిశీలించేందుకు ఓకే చెప్పింది. సుస్థిర మైనింగ్ కోసం నిర్వహణ ప్లాన్‌ను సిద్ధం చేయాలని పర్యావరణ మంత్రిత్వశాఖను సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ ప్లాన్ ఖరారయ్యే వరకు మైనింగ్ కోసం కొత్తగా లీజులు ఇవ్వకూడదని ఆదేశాల్లో పేర్కొంది. కాగా.. ప్రపంచంలోనే పురాతనమైన పర్వతశ్రేణుల్లో ఆరావళి ఒకటి. వాటిలో మితిమీరిన మానవ కార్యకలాపాలు, వనరుల దోపిడీ కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దానివల్ల పలు రాష్ట్రాలతో పాటు రాజధాని దిల్లీ ప్రాంతం సైతం భవిష్యత్తులో తీవ్ర వాతావరణ దుష్పరిణామాలతో తల్లడిల్లే ప్రమాదం పొంచి ఉందని ఎప్పటినుంచో ఆందోళనలు వినిపిస్తున్నాయి.

## గ్రామస్థాయిలో ఐదుగురితో జనసేన కమిటీలు: పవన్

కమిటీల నిర్మాణంలో భాగంగా గ్రామస్థాయిలో ఐదుగురితో కమిటీని నియమించాలని.. గ్రామాభివృద్ధిలో వారు భాగమయ్యేలా చేద్దామన్నారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు ఐదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేటెడ్ పదవులపైనా పవన్ సమీక్షించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు జనసేన పొందిన పదవుల వివరాలను పవన్ పరిశీలించారు. మిగిలిన పదవుల భర్తీపై ఆయన పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకెళ్లడంతో పాటు పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలు అందించే దిశగా ప్రయాణిస్తున్నామని చెప్పారు. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలని పవన్ స్పష్టం చేశారు. ఈ విభాగంలో 11 మంది వరకూ సభ్యులను నియమించాలని నిర్ణయించారు. ఇకపై ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలన్నారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో తప్పనిసరిగా ఒకరు, గరిష్ఠంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలని చెప్పారు. 11మంది సభ్యులు ఉండే కమిటీలో ముగ్గురు వీర మహిళలకు స్థానం కల్పించాలని పవన్ నిర్దేశించారు.

# దివిస్ సహకారంతో స్మశాన వాటిక అభివృద్ధి




**తగరపువలస, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

భీమునిపట్నం మండలం చి ప్పాడ దివిస్ లేబరేటరీ యాజమాన్యం సంస్థ ఆర్థిక సహకారంతో సుమారు రూ. 13,15,390/- నిధులతో తుడెం పంచాయతీ స్మశాన వాటికలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. స్మశాన వాటిక లోపలికి వెళ్ళుటకు రహదారి ఏర్పాటు, వెయిటింగ్ హాల్ నిర్మాణము, గేట్ . ఆర్చ్, ప్రహరీ గోడ మరమ్మతులు రంగులు వేయించడం జరిగింది. ఈ విధంగా స్మశానవాటికను ఆధునికేకరించి న దివిస్ సంస్థ పంచాయితీకి అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాలి నరసాయమ్మ దివిస్ ప్రతినిధులు ఏ శ్రీనివాస్ పి శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య విద్యకు కూటమి తూట్లు...

**33వార్డులో సంతకాల సేకరణలో**

**మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి**





**విశాఖపట్నం,అల్లిపురం, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

పేదల ఎదుగుదలంటే ముందు నుండే చంద్రబాబుకు ఒక రకమైన ఈర్ష ఉంటుందనీ మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. పేదల వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయొద్దంటూ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు 33వ వార్డు అధ్యక్షుడు ముత్తా బత్తుల రమేష్ ఆధ్వర్యంలో నీలమ్మ వేపచెట్టు జంక్షన్లో కోటి సంతకాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై యువత విద్యార్థులు, మేధావులు ప్రజల నుండి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో సచిన్దంగా ప్రజలు ముందుకు వచ్చి సంతకాలు చేయడం కూటమి వ్యతిరేక విధానాలు తేటతెల్లమవుతున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమ పాలనకు, చంద్రబాబు దుర్మార్గపు పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గ్రహించారన్నారు. 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చెయ్యడం పేదలకు అన్యాయం జరుగుతుందని తెలిసి కూడా వైద్య విద్యను దూరం చేయడం దుర్మార్గమన్నారు. ఆరోగ్యశ్రీని కూడా నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ జాన్ వెస్లీ, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భరత్, స్టేట్ మహిళా సెక్రెటరీ బోరా విజయలక్ష్మి, స్టేట్ అంగనవాడి జనరల్ సెక్రెటరీ సలాడి భాను, మాజీ కార్పొరేటర్ పచేపల్లి రాము, 37 వార్డ్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, జిల్లా మెంబర్ బుడుగు శ్రీనివాసరావు, సౌత్ అనుబంధ సంఘం అధ్యక్షులు సూర్య,బురల చిన్న,బేవార మహేష్,వాసుపల్లి బంగారమ్మ, ఆకుల శ్యామ్, కొణతాల కృష్ణవేణి,లక్ష్మి కాంతం,సాగర్, చోడిపిల్లి శివ,పులి,చంద్రకళ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నిక

**నాగర్ కర్నూల్, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం రాంరెడ్డిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పాట్లావత్ సాలి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాట్లావత్ సాలిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో 'పబ్లిక్ స్పీచ్' ఎడిటర్ సుంకర రాజా దుర్మరణం

**సీతమ్మ దార, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

విశాఖ మీడియాలో తీరని విషాదం చోటుచేసుకుంది. సీనియర్ జర్నలిస్ట్, 'పబ్లిక్ స్పీచ్' పత్రిక ఎడిటర్, మృదుస్వభావి సుంకర రాజా అకాల మరణం జర్నలిస్ట్ లోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. నిత్యం వార్తల వేటలో ఉండే ఆయన, తానే ఒక విషాద వార్తగా మారి తోటి మిత్రులను శోకసంద్రంలో ముంచేసారు.బుధవారం ఉదయం తూర్పు నౌకాదళం నిర్వహించిన 'నేవీ డే' ప్రెస్ మీట్‌ను కవర్ చేయడానికి సుంకర రాజా ఎంతో ఉత్సాహంగా వచ్చారు. విధి నిర్వహణలో నిమగ్నమై, తోటి జర్నలిస్టులతో ఆప్యాయంగా గడిపారు. ప్రెస్ మీట్ ముగిసిన అనంతరం, ఇదే తన చివరి అసైన్‌మెంట్ అవుతుందని, తోటి వారికి అదే ఆఖరి చూపు అవుతుందని ఎవరూ ఊహించలేదు.విధి నిర్వహణ ముగించుకుని, రామాటాకీస్ రోడ్డులోని తన ఇంటికి నడిచి వెళ్తుండగా మృత్యువు కారు రూపంలో దూసుకొచ్చింది. వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో రాజా ప్రాణాలు కోల్పోయారు. ఇంటికి చేరాల్సిన మనిషి.. అనంతలోకాలకు వెళ్లిపోవడం ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది.సుంకర రాజా 'పబ్లిక్ స్పీచ్' పత్రికకు ఎడిటర్‌గా వ్యవహరిస్తూనే, అదే పేరుతో డిజిటల్ ఛానల్‌ను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. గతంలో ఆయన 'రాజ్ న్యూస్' కంట్రిబ్యూటర్‌గా కూడా పనిచేశారు. రాజా కేవలం జర్నలిస్ట్ మాత్రమే



కాదు, మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి. ఆయన చిరునవ్వు, స్నేహపూర్వక పలకరింపులు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఈ కష్ట సమయంలో సుంకర రాజా కుటుంబానికి విశాఖ జర్నలిస్టులందరి తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుందాం.



# ప్రకృతి పంటల మేళాకు ముఖ్య అతిథిగా వ్యావసాయ శాఖ మంత్రి

- నేటి నుండి 7 వ తేదీ వరకు ఆర్గానిక్ మేళా
- ఎయు ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో మేళా ఏర్పాట్లు పూర్తి
- 4వ తేదీ ఉదయం 11 గుంటలకు ప్రకృతి పంటల మేళా ప్రారంభం.
- జలగం కుమారస్వామి, జాతీయ కార్యదర్శి, భారతీయ కిసాన్ సంఘ్





**ఎంవీపీ కాలనీ, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

ప్రకృతి రైతుల పంటల మేళాకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విచ్చేస్తున్నారు అని భారతీయ కిసాన్ సంఘం జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి పిలుపునిచ్చారు. బుధవారం మధ్యాహ్నం విశాఖపట్నం లోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 4వ తేదీ ఉదయం 11 గుంటలకు ప్రకృతి పంటల మేళా ప్రారంభం అవుతుంది అన్నారు. ఈ నెల 4 నుండి 7 వ తేదీ వరకు నిర్వహించె మేళా కు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి అని పేర్కొన్నారు. ఈ మేళాను ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, వారాహి ఫెడరేషన్, హలో వైజాగ్, టెర్రస్ గార్డెన్ గ్రూప్ లు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ, అగ్రి డిఎన్ఎ వెంచర్స్ సంస్థల నేతృత్వంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, ప్రకృతి రైతులు ఎన్ నరేంద్ర, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితర ప్రకృతి రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆరోగ్యం, ఆహ్లాదం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**





**పెందుర్తి, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి తో పాటు ఆరోగ్యం, ఆహ్లాదం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన 8వ జోన్ 96 వ వార్డు పరిధిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బృందావనం గార్డెన్స్ లో స్పోర్ట్స్ థీమ్ పార్కులో మౌలిక వసతులు కల్పించేందుకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విశాఖ నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమం అభివృద్ధితో పాటు ఆరోగ్యం, ఆహ్లాదం అవసరమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని తెలిపారు. పెందుర్తి నియోజకవర్గం పరిధిలో 96వ వార్డులో ప్రజల ఆరోగ్యం కొరకు సుమారు రూ . 155 లక్షల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అలాగే సుమారు రూ . 198 లక్షల వ్యయంతో బృందావనం గార్డెన్స్ లో స్పోర్ట్స్ థీమ్ పార్క్ లోని మౌలిక వసతుల కల్పనకు పెందుర్తి శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామని తెలిపారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పెందుర్తి నియోజకవర్గం లోని అన్ని వార్డులను సమదృష్టితో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పెందుర్తి పరిధిలోని 96 వార్డులో సుమారు 3 కోట్ల 53 లక్షల రూపాయల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, బృందావనం గార్డెన్స్ లో స్పోర్ట్స్ థీమ్ పార్కులో అన్ని వసతులు కల్పనకు శంకుస్థాపన చేశామని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సేనాపతి వసంత, బల్ల శ్రీనివాసరావు తో పాటు జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు ప్రవీణ్, సహాయక ఇంజనీరు శివకుమార్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబి దాడిలో దొరికిన అసిస్టెంట్ సప్లై ఆఫీసర్



**గాజువాక, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

గాజువాకలో అవినీతి నిరోధక శాఖ అధికారులు మంగళవారం నిర్వహించిన ఏసీబి దాడిలో పట్టుబడ్డ అసిస్టెంట్ సప్లై ఆఫీసర్ కృష్ణను అదుపులోకి తీసుకున్నారు. పది వేలరూపాయులు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు, కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు ఏసీబీ అధికారులు విచారణలో భాగంగా పరిశీలిస్తున్నారు. ఆరు నెలల క్రితం రేషన్ బియ్యంతో పట్టుబడిన రెండు ఆటోలని పట్టుకున్న సివిల్ సప్లై అధికారులు. పట్టుబడిన ఆటోలను విడుదల చేయమని హైకోర్టు ఆదేశాలు అనుసరంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కూడా భాధితుల పక్షాన ఆటోలు విడుదలకి సర్కిల్ -3 ఏ.ఎస్.వో కృష్ణకి ఆదేశాలు జారీ చేశారు. అయిన రెండు ఆటోలు విడుదలకి నెల రోజులగా ఏ. ఎస్. వో కృష్ణ చుట్టు తిరిగితున్న బాధితులు, ఆటోలు విడుదలకి 10 వేలు డిమాండ్ చేసిన ఏ. ఎస్. వో కృష్ణ. లంచం ఇవ్వడానికి ఇష్టపడని బాధితులు ఏసీబీ అధికారులకి ఫిర్యాదు చేసారు. ఈరోజు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకి పట్టుబడ్డ ఏ. ఎస్. వో కృష్ణపై కేసు నమోదు చేసి ఏసీబీ డిఎస్పీ రమణ మూర్తి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు సివేరి అబ్రహాం





**అరకు, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకువేలి మండలం, సరభగుడ గ్రామ సమీపంలో ఉన్న దొర వారి రెస్టారెంట్ ఎదురుగా నూతనంగా నిర్మించిన విజయ్ దొర టిఫిన్ సెంటర్ ను ఈరోజు ఉదయం ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అబ్రహం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఫిన్ సెంటర్ పెట్టడం చాలా ఆనందంగా ఉందని కష్టమర్లకు నాణ్యమైన టిఫిన్ ను అందించి దినదిన అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊరుములు సర్పంచ్ మాదల బుట్కి ,టీడీపీ యువనేత సివేరి ప్రశాంత్ కుమార్,పాస్టర్లు చందర్ రావు,సాల్మన్ రాజ్,జాన్,రాజ్ పాల్ ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 29వ వార్డులో స్పోర్ట్ క్లబ్ ను ప్రారంభించిన విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఈరోజు చందక వీధిలో 10.45 లక్షల వ్యయంతో నిర్మించిన స్పోర్ట్స్ క్లబ్ను విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు,విశాఖ సిటీ జనసేన ప్రెసిడెంట్ అయిన వంశీ కృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ 29వ వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎక్కువ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ,ప్రజల అవసరాలకు అనుగుణంగా నడుచుకునే ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో 29వ వార్డు మాజీ కార్పొరేటర్ బుద్ధల అనురాధ,29వ వార్డు జనసేన అధ్యక్షులు అంగటి శ్రావణ్ కుమార్,29వ వార్డు జనసేన సీనియర్ నాయకులు మన్యాల శ్రీనివాస్,29వ వార్డు ఇంచార్జి రవిశ్వరావు,29వ వార్డు జనసేన నాయకులు మురళీ కృష్ణ, సొండి శివ,నడుపురి రాజు, సారిపిల్లి శ్రీనివాస్, పడిమి కిషోర్, అంగటి సురేష్,లక్ష్మణ్,శ్రీకాంత్,సుమంత్, ఒమ్మి సాయి,శోభా,ఝాన్సీ, ఉమా శంకర్,కొవ్వూరు సాయి,వర్ధన్(పండు),వీరేంద్ర,పవన్, భాగ్య రాజు, నరసింహ మూర్తి,మురళి,ప్రవీణ్,కార్తీక్,అభి,సందీప్ మరియు గ్రామ పెద్దలు చందక అప్పలరాజు గారు, సదా గారు,వెంకటరావు,విజయ్, మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## "హనుమాన్ వ్రత పూజలు ఘనంగా"

**- భక్తి సేవలో 2వేల మందికి అన్నప్రసాదం**



**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

నగరంలోని లక్ష్మీ టాకీస్ చిలకపేటలో ఏర్పాటైన శ్రీ విజయ ప్రసన్న ఆంజనేయ స్వామివారి దేవాలయంలో హనుమాన్ వ్రత పూజలు భక్తి పరవశంగా నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో పంచామృతాభిషేకాలు, సిందూరాభిషేకం, తమలపాకు పూజలు ఘనంగా జరగగా, భక్తులు హనుమన్నాధుడి నామస్మరణతో ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ వ్యవస్థాపకులు ఇళ్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా, సుమారు 2వేల మంది భక్తులకు అన్నసంతర్పణ అందించారు. ఈ సేవా కార్యక్రమం అందరి హృదయాలను హత్తుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ, కార్పొరేటర్ సాధిక్, కళా ఆస్పత్రి అధినేత పీవీ రమణమూర్తి, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తి, సేవలు, సాన్నిధ్యం కలిసిన ఆ పుణ్యక్షణాల్లో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో నిండిపోయాయి.

## టిక్కో హౌస్‌లో ఇల్లు మంజూరుకు అయ్యి లబ్ధిదారులకు బ్యాంకు లో లోన్ కోసం ఎమ్మెల్యే గణబాబు కృషి

**గోపాలపట్నం, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం , గోపాలపట్నంజ లో ప్రభుత్వ విప్ గణబాబు గతంలో పద్మనాభనగర్ , అచ్చినాయుడులోవ , టిక్కో హౌస్ , లో ఇల్లు మంజూరు అయి బ్యాంకు లో లోన్ కానీ లబ్ధిదారులకు ప్రైవేట్ బ్యాంకు అధికారులు తో మాట్లాడి లబ్ధిదారులను, జీవీఎంసీ అధికారులను, బ్యాంకు అధికారులను సమన్మయం చేసి లోన్ మంజూరుకు కృషి చెయ్యడం జరిగినది. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎటువంటి పురోగతి లేకుండా టీడ్కో హౌస్ల ను నిర్వీర్యం లో వదిలేయడం చాలా బాధాకరమని తెలియజేశారు. ఈ సందర్భంగా టిక్కో హౌస్ లబ్ధిదారులు గణబాబు కి జకృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు , జీవీఎంసీ అధికారులు , బ్యాంక్ అధికారులు , సిబ్బంది అధిక సంఖ్యలో లబ్ధిదారులు మొదలగున్నవారు పాల్గున్నారు.



# వైయస్సార్ కాలనీ, సాయిరాం కాలనీలో అభివృద్ధి పనులుకు శ్రీకారం

**రూ.28 లక్షలతో రోడ్లు,కాలువలు నిర్మాణం -5 వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత**





**మధురవాడ, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఐదవ వార్డు లో చురుకుగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత అన్నారు. ఈరోజు వార్డు పరిధిలో సాయిరాం కాలనీ, వైయస్సార్ కాలనీలలో సుమారు రూ.28 లక్షలతో చేపట్టుతున్న అభివృద్ధి పనులకు ఆమె ఈరోజు భూమి పూజ చేశారు. అనంతరం కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ అధికారం చేపట్టిన తర్వాత నుండి రాష్ట్రం అభివృద్ధిలోనూ సంక్షేమంలోనూ పరుగులు పెడుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారాద్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రముఖ దిగ్గజ కంపెనీలు సైతం క్యూ కడుతున్నాయని, సమర్ధుడైన నాయకుడు ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందని ఆమె అన్నారు. ఐదవ వార్డు పరిధిలో గల శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సహకారం తో సుమారు 12 కోట్ల నిధులతో రోడ్లు కాలువలు,మెట్ల మార్గాలు మరియు భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టడం జరుగుతుందని, ఇంకా వార్డులో త్రాగునీటి సమస్య పరిష్కారానికి ప్రణాళికలో రచించడం జరిగిందని దశలవారీగా అన్ని పనులు పూర్తి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జరాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు,ఈగల రవికుమార్, వైయస్సార్ కాలనీ తెలుగుదేశం పార్టీ నాయకులు జఓలేటి శ్రావణ్, వంక నూకరాజు, కోసూరు మాధవ, ఇమంది రాజు, ప్రమీల దేవి, దేవా, శివ సంతోష్, వాయిలాడ అప్పారావు, షేక్ మదీనా, కొత్త లక్ష్మీనారాయణ ,కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెవెన్యూ పరిపాలనలో పారదర్శకత సమయపాలనకే ప్రాధాన్యం

**-జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**






**అనకాపల్లి, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

రెవెన్యూ సేవలలో సమయపాలన, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనను కట్టుదిట్టం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఎం . జాహ్నవి తో కలిసి జిల్లా రెవెన్యూ విభాగ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రతి రోజు ఫీల్డ్ లో మానిటరింగ్ చేసి, సేవలలో ఆలస్యం లేకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. జిల్లాలో వివాదరహిత భూ రికార్డులు, బాధ్యతాయుత రెవెన్యూ పరిపాలన కోసం అధికారులు మరింత చురుకుగా పనిచేయాలన్నారు. ఆన్లైన్ సేవలు, భూ వ్యాపింగ్, రికార్డులు అప్డేషన్, మ్యుటేషన్ దరఖాస్తులు వంటి అంశాల పై పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దాలని, నిర్ణీత గడువులో రిపోర్టులు సమర్పించాలన్నారు. మండల స్థాయిలో తరుచూ ఫీల్డ్ ఇన్స్పెక్షన్లు చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, పిజిఆర్ఎస్ పిటిషన్లు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వెరిఫికేషన్ చేసి నివేదికలు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓ లు షేక్ అయిషా, రమణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, ఎడి సర్వే, సివిల్ సప్లై అధికారులు, జిల్లాలో గల తహసీల్దార్లు , కలక్టరేట్ సూపరింటెండెంట్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సాంకేతికతతో మూడు రెట్ల ఆదాయం

## రైతును రాజు చేసేలా ప్రభుత్వ ప్రణాళిక

## 3 మండలాల విలీనానికి సూత్రప్రాయ అంగీకారం: గంటా









**భీమిలి, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

సంప్రదాయ వ్యవసాయానికి సాంకేతికను జోడించడం ద్వారా రైతులు మూడు రెట్ల ఆదాయాన్ని ఆర్జించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని బోని గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన "రైతన్న మీ కోసం" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాణిజ్యపరంగా డిమాండ్ ఉన్న పంటల ద్వారా వ్యవసాయాన్ని పండగలా మార్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నారని చెప్పారు. చక్కని ఆరోగ్యాన్ని అందించే మిల్లెట్ వంటలు తనకు ఎంతగానో నచ్చాయన్నారు. ఆర్థికంగా అండగా నిలవడానికి 47 లక్షల రైతుల ఖాతాల్లోకి రెండు విడతల్లో రూ.14 వేల చొప్పున మొత్తం రూ. 6,300 కోట్లు జమ చేశామని.. భీమిలి నియోజకవర్గంలో 15 వేల మందికి రూ.11 కోట్లు అందించడం జరిగిందని వివరించారు. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హతల గుర్తింపులో రాజకీయాలకు తావు లేదన్నారు. పంటలతో పాటు పువ్వులు వంటివి నిల్వ చేసుకోవడానికి రైతులు సొసైటీగా ఏర్పడితే, కోల్డ్ స్టోరేజ్ ల నిర్మాణం ద్వారా వారికి సహకరించడానికి కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయని తెలియజేశారు. ఇనాం భూముల్లో తరాలుగా వ్యవసాయ చేస్తున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు తొందర్లోనే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ ఎన్నికల హామీలు సమర్థంగా అమలు చేశామని.. మరోవైపు అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు. భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్, మున్సిపల్ మంత్రి నారాయణ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారని ప్రకటించారు. రైతుకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చిత్రపటానికి గంటా సహా కూటమి నేతలు పాలాభిషేకం చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన వ్యవసాయ ఉత్పత్తుల ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. వ్యవసాయ శాఖ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, వ్యవసాయ శాఖ ఏడీ చంద్రశేఖర్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పుడు, బి.ఆర్.బి.నాయుడు, కోరాడ రమణ, ఎస్. సత్య వరప్రసాద్, పాండ్రంగి అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, కురుమిన లీలావతి, గంధ్రెడ్డి స్వామినాయుడు, బలిరెడ్డి మల్లిఖార్జునరావు, కొప్పల రమేష్, ఎం.శివాజీ, రామరాజు, మామిడి దుర్గారావు, కె.అచ్యుతరావు, మజ్జి నందీష్, మొకర అప్పలనాయుడు, చందవరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భోని గ్రామం లో రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న భీమిలి శాసన సభ్యులు -గంట



**ఆనందపురం, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

ఆనందపురం మండలం లోని భోని గ్రామం లొ రైతన్న మీకోసం కార్యక్రమం లొ ముఖ్యఅతిధి గా పాల్గొన్న గౌరవనీయులు శాసన సభ సభ్యులు గంటా శ్రీనివాస్ రావు , భీమిలి నియోజకవర్గం, జాతీయ బిసి సంక్షేమ సంఘం విశాఖ జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగోతి నాగమణి., కూటమి నాయకులు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనటం జరిగింది.

## దాబుగుడ గ్రామంలో సీ,సీ రోడ్డు ప్రారంభించాలి.



**అరకు, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

ఆదివాసీ గిరిజన సంఘ నాయకులు డిమాండు. అల్లూరిసీతరామరాజు జిల్లా, అరకువేల్లి మండలంలోని మాదల పంచాయతి, దాబుగుడ గ్రామానికి గతంలో 500మీటర్ మంజూరైన సిసి రోడ్డు వెంటనే ప్రారంభించాలని మాదల పంచాయతీ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కుమిడి రమేష్,మాట్లాడుతూ సిసి రోడ్డు టెండర్ తీసుకున్న కాంట్రాక్ట్ తక్షణమే స్పందించి ఫిబ్రవరి చివరివారం కల్లా గ్రామానికి రోడ్డు అందుబాటులో లేనియెడల ఉద్యమం తప్పవని కండక్ట్ కాంట్రాక్ట్ పై మండిపడ్డ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులురమేష్ ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు,ప్రసాద్, పెస అధ్యక్షులు గురుమూర్తి, రాము, పాల్గొన్నారు.

## అవంతి ఇంజినీరింగ్ కళాశాల లో అయ్యప్ప స్వామి అంబళం పూజ

**తగరపువలస, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాల నందు తేది 04-12-2025 గురు వారం నాడు సాయింత్రం 6:00 గం లకు అవంతి ఇంజినీరింగ్ కళాశాల అదినేత (మాజీ మంత్రి) ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప అంబళం పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ మహా పడి పూజ బ్రహ్మశ్రీ ప్రవీణ్ కుమార్ నంబూద్రి (కెరళ తంత్రి) వారిచే పూజ,శ్రీరస్తు భజన మండలి తులసి భాస్కర్ వారి చేత మహా భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ మహా పడి పూజ కార్యక్రమం కి చుట్టు పక్కల ప్రాంతాల్లో ఉన్నా అయ్యప్ప స్వామి,భవాని ,శివ మాలాదారణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి మెండైన ఆశీర్వాదాలు తీసుకోవాలని మాజీ మంత్రి అయ్యప్ప స్వామి దీక్షాపరులును ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు

**కలెక్టర్ విజయ్ కృష్ణన్ -డ్రిప్ ఇరిగేషన్, షేడ్ నెట్ సాగు రైతులకు ఆదర్శం**

**అనకాపల్లి, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

బుచ్చయ్యపేట మండలం కొండెంపూడి గ్రామంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ బుధవారం సందర్శించి ఆధునిక వ్యవసాయం అమలవుతున్న విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతుల ఆదాయాన్ని పెంచడం కోసం కొత్త సాంకేతిక పద్ధతుల వినియోగం అత్యవసరమని, శాస్త్రీయ విధానాలు అనుసరిస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు సాధించవచ్చని కలెక్టర్ సూచించారు. స్థానిక రైతు వియ్యపు నాగరాజు తన 6 ఎకరాల భూమిలో డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని అమలు చేస్తూ సీజన్‌లకు సంబంధం లేకుండా అన్ని రకాల కూరగాయలను సాగు చేస్తున్నారు. నీటి పొదుపుతోపాటు సమయానుకూలంగా తేమ అందుతుండడంతో పంటల ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు. దీంతో సంవత్సరం పొడుగునా మంచి దిగుబడులు సాధించి లాభాలను పెంచుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా ఆయన ఏర్పాటు చేసిన షేడ్ నెట్‌లో కూరగాయల నారులను ప్రోట్రే పద్ధతిలో అభివృద్ధి చేయడం ద్వారా అధిక నాణ్యత కలిగిన నారులు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ నారులను సమీప గ్రామాల రైతులకు సరఫరా చేసి అదనపు ఆదాయాన్ని పొందుతున్నారు. నాణ్యమైన నారు వాడడం వల్ల పంటలు ఆరోగ్యంగా పెరుగుతున్నాయని, ఈ విధానం మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించారు.

# శీతాకాల రుగ్మతలకు ఆయుర్వేదంతో ఉపశమనం : డాక్టర్ హేమాక్షి






**సీతానగరం, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

శీతాకాలంలో ప్రబలే రుగ్మతలకు ఆయుర్వేద ఔషధాలతో మెరుగైన ఆరోగ్య ఫలితాలు ఉంటాయని బూర్జ, ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి సూచించారు. బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో రోగులకు తనిఖీలు చేస్తూ శీతాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు, నివారణోపాయాలపై బుధవారం పలు సూచనలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కాలంలో ముఖ్యంగా పడిసం, దగ్గు, ఆయాసం, ఉబ్బసం, గొంతు నొప్పి, చర్మము పొడిబారడం, జుట్టు రాలుట, వాత నొప్పులు, కాళ్ళు పగుళ్ళు, మలబద్ధకం, దంత నొప్పులు, నోటి దుర్వాసన మొదలు సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని, నివారణకు పలు ఆయుర్వేద మందులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. మన పరిసరాల్లో ఆయుర్వేద గుణాలున్న ఔషద మొక్కలు,ఇంటి వద్ద చిట్కాలు కూడా శీతాకాల రుగ్మతకు ఎంతగానో దోహద పడతాయన్నారు. వేడినీటిలో కర్పూరం, పసుపు, తులసి ఆకులు వేసి ఆవిరి పట్టడం ద్వారా పడిశం, గొంతు నొప్పి నుండి ఉపశమనం పొందవచ్చు అన్నారు. మనకు అందుబాటులో ఉన్న నేలవాము, కానుగ, ఖదిర వంటి వాటితో పళ్ళు తీసుకోవడం ద్వారా నోటి దుర్వాసన, దంత నొప్పులకు మంచిదన్నారు. ఇలా మన దేశ ఆయుర్వేద వైద్య విధానానికి ప్రాచీన కాలం నుండి ఎంత ప్రాముఖ్యత ఉందని తెలియజేశారు. ప్రజల అవగాహనకు ఔషద గుణాలున్న మొక్కలను వైద్యశాల ప్రాంగణంలో వేయడం జరిగిందన్నారు.

## తెదేపా లో చేరిన కొత్తూరు వైసీపీ నాయకులు





**అనంతగిరి, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

అరకులోయ నియోజకవర్గం, అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు భీమవరపు గంగులు, ఆయన అనుచరులు 100 మంది బుధవారం తెదేపా లో చేరారు. ఈ మేరకు తెదేపా అరకు నియోజకవర్గ పరిశీలకులు కరణం శివరామకృష్ణ, ఇంచార్జ్ దొన్నుదొర కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు నచ్చి తెదేపా లో చేరినట్లు వారు తెలిపారు. మండలంలో తెదేపా బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని దొన్నుదొర సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు సివేరి సుబ్బారావు, ఉపాధ్యక్షులు మజ్జి భీమరాజు, మండల తెలుగు యువత మండల అధ్యక్షులు డుంబారి శ్యామ్, ఏఎమ్సీ చైర్మన్ బొరిబొరి లక్ష్మీ తదితరులు ఉన్నారు.

## మాజీ సిఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అనకాపల్లి జిల్లా వైఎస్సార్సీపీ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడు బొద్దపల్లి హేమంత్ కుమార్



**పరవాడ, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి అనకాపల్లి జిల్లా లో వైయస్ఆర్ స్టూడెంట్ యూనియన్ అధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ఆదేశాలతో పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ సహకారం తో జిల్లా, నియోజకవర్గం లో స్టూడెంట్ యూనియన్ నాయకులతో కలిసి ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా అన్ని నియోజకవర్గ లో నిర్వహించడం జరుగుతుంది అని వైఎస్ జగన్ కి తెలిపారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యార్థులు పడుతున్న సమస్యలు పై విద్యార్థిలు తో కలిసి నిరసన కార్యక్రమం లు చేపడుతూ ప్రభుత్వం ను ప్రశ్నించాలని అని సూచించారు.

## పాడి పశువులకు(ముద్ద చర్మ వ్యాధి) రాకుండా టీకాలు వేసిన పశు వైద్యాధికారి సురేష్ కుమార్

**పరవాడ, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

పరవాడ మండలం నాయుడు పాలెం గ్రామంలో ఆవులు, దూడలలో(ముద్ద చర్మ వ్యాధి) రాకుండా వాడచీపురుపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ పోతిరెడ్డి టీకాలు వేసే కార్యక్రమం చేపట్టారు. ఈ వ్యాధి సోకడం వల్ల ఆవులు, దూడలలో చర్మం పై పుండులు ఏర్పడి తీవ్ర అనారోగ్యము తో పాటు మరణాలకు దారి తీసే అవకాశమున్నది అని తెలిపారు. ఈ టీకాలు కార్యక్రమం లో 80 పశువులకు టీకాలు వేయడమైనది. ఈ టీకాలు కార్యక్రమం ఈ నెల 15/12/2025 వరకు కొనసాగునని మండలం లో ప్రతి గ్రామంలో పాడి రైతులు ఈ అవకాశము వినియోగించుకోవాలని వాడచీపురుపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ పోతిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, పశు సంవర్ధక సహాయకులు నూకరత్నం,పద్మావతి, దివ్య సాయి పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీని త్వరలో విశాఖ స్టీల్ ప్లాంట్ కి తీసుకువస్తాం : సునీల్ అహిరా





**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

ఏఐసీసీ ఆదేశాల మేరకు సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ సంస్థగత నిర్మాణం కాంగ్రెస్ పార్టీ పై దృష్టి సారించింది, ఈ సందర్బంగా ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి, విశాఖ జిల్లా పరిశీలకులు సునీల్ అహిరా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ ఎన్నికల సందర్బంగా ఈరోజు విశాఖ తూర్పు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు, వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ సంస్థగత నిర్మాణంలో భాగంగా విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి వారి మనసులో ఉన్న అభిప్రాయం తెలుసుకొని వారి అభిష్టం మేరకు మెజారిటీ నిర్ణయంతో పార్టీ జిల్లా అధ్యక్షుడిని ఎంపికచేయడానికి నేను విశాఖ వచ్చానని, జిల్లాలో నాయకులు పార్టీని వీడిన క్యాడర్ చెక్కు చెదరలేదని, కొత్త డీసీసీ ఎంపిక తరువాత పార్టీ బలోపేతం పైన దృష్టి పెడతామని, ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తామని ఆయన అన్నారు,విశాఖకు స్టీల్ ప్లాంట్ కోహినూర్ వజ్రం లాంటిదని, ఇందిరమ్మ ఇచ్చిన స్టీల్ ప్లాంట్ బీజేపీ తన కార్పొరేట్ మిత్రుడు అదానికి అమ్మేస్తోందని, స్టీల్ ప్లాంట్ పై స్పష్టమైన ప్రకటన చేసేవరకు జిల్లాలో బీజేపీ నాయకులను తిరగనీయకుండ అడ్డుకోవాలని ఆయన స్టీల్ ప్లాంట్ ఉక్కు కార్మిక సంఘం నాయకులకు, నిర్వాసితులకు పిలుపునిచ్చారు. లోకసభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ త్వరలో విశాఖ స్టీల్ ప్లాంట్ కి వస్తారని, స్టీల్ ప్లాంట్ ని అమ్మనివ్వమని సైల్ లో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని ఆయన అన్నారు. బీజేపీ చేయకపోతే మూడున్నర సంవత్సరాలు ఓపిక పడితే కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం మేము సైల్ లో విలీనం చేసి స్టీల్ ప్లాంట్ ని లాభాల బాటలోకి తీసుకువస్తామని, అంతవరకు ప్రైవేటికరణ జరగకుండా కాంగ్రెస్ అడ్డుకుంటుందని సునీల్ అన్నారు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన విభజన హామీలు సాధించడంలో ఆంధ్ర ఎంపీలు విఫలమయారని పార్లమెంట్ లో రాష్ట్ర ప్రజల గొంతు వినిపించే నాధుడు పార్లమెంట్ లో లేరని ఆయన అన్నారు, ఎల్ ఐ సి, బి ఎస్ ఎన్ ఎల్, పోర్టులు అన్ని అమ్మేస్తున్నారు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అన్నిటిని తిరిగి వెనక్కి తెస్తామని సునీల్ అహిరా అన్నారు. తూర్పు నియోజకవర్గం నుండి పలువురు విద్యావంతులు డా జీ పవన్ కుమార్, డా. విక్రమ్, డా మల్లెల రాజేంద్ర ప్రసాద్, మెహెష్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఏపీసీసీ పరిశీలకులు అమర్ జా బేగం, మార్టిన్ లూథెర్, జమ్ము ఆదినారాయణ,పీసీసీ ఉపాధ్యక్షులు వేగి వెంకటేష్, ఏపీసీసీ స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్, డీసీసీ కోర్డినేటర్ ఎల్ ఎన్ హాసిని వర్మ, తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి,దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ కే వి సూర్యనారాయణ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాండవ గాయత్రి, సీనియర్ నాయకులు గుత్తుల శ్రీనివాస్, వజపర్తి శ్రీనివాస్,దేవర సునంద దేవి, మాకిన లక్ష్మి, ఉమ్మిడి భాస్కర్,గవర వెంకటరమణ,సోడాదశి సుధాకర్, వై ఎస్ జగన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు దుప్పట్లు పంపిణి





**పార్వతీపురం, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

మన్యం జిల్లా కొమరాడ మండలం కొమరాడ... బ్రహ్మశ్రీ కంచువోజు రామ్మోహనరావు మాస్టర్ అర్థం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు అతని శిష్య బృందం మన కొమరాడ మండలం లో గిరిజన ప్రాంతం లో చదువుతూ ఉన్న విద్యార్థుల కోసం 336దుప్పట్లు ఇస్తున్నారు. వాటిని బుధవారం మండల విద్యా శాఖ అధికారి ఇంటివద్ద మండల విద్యా శాఖ అధికారి జామి నారాయణ స్వామి మరియు మండల విద్యా శాఖ అధికారి గులిపల్లి చిన తిరుపతిరావు చేతులు మీదుగా ఆయా పాఠశాల ఉపాధ్యాయలుకు అందజేశారు. ఈ కార్యక్రమం లో జల్లు నారాయణ రావు, తుమ్మ గుంట శంకర రావు, గయా ప్రకాష్,గోపాల్, ఉపాధ్యాయులు రాగాల శ్రీనివాస్ రావు,పంచాయితీ కార్యదర్శి బొత్స నరేష్,మొదలగువారు పాల్గొన్నారు.

## జీవీఎంసీ నూతన జోనల్ కార్యాలయాలను పరిశీలించిన కమిషనర్.





**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రెండు జోనల్ కార్యాలయాలను మంజూరు చేసిన నేపథ్యంలో 51 వ వార్డు మాధవధార వుడా లేఔట్ లో నిర్మాణ దశలో ఉన్న జీవీఎంసీ నార్త్ జోన్ కార్యాలయాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ఆ సమీపంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నార్త్ జోన్ కార్యాలయంలో అన్ని సదుపాయాలతో విధులు కార్యాచరణకు సిద్ధం చేయాలని , వార్డు నెంబర్ 85 లో రాజీవ్ గాంధీ కల్యాణ మండపం లో తాత్కాలికంగా అగనంపూడి జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటుకు డిసెంబర్ 15 తేదీ నాటికి పూర్తి చేసి సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణరాజును ఆదేశించారు. బుధవారం ఆయన మాధవధార వుడా లేఅవుట్ లో తాత్కాలికంగా సిద్ధం చేసిన నార్త్ జోన్ కార్యాలయాన్ని, అగనంపూడి లో తాత్కాలికంగా అగనంపూడి జోనల్ కార్యాలయం ఏర్పాటుకు సూచించిన రాజీవ్ గాంధీ కళ్యాణమండపాన్ని అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉత్తర్వుల మేరకు ప్రస్తుతమున్న మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ 8 జోన్లకు బదులుగా 10 జోనల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అందులో నార్త్ జోన్ ఏర్పాటు చేయుటకు వార్డ్ 51 నందు మాధవధార వుడా లేఔట్ లో నిర్మాణ దశలో ఉన్న మూడంతస్తుల భవనాన్ని పరిశీలించి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధాన ఇంజనీర్ కు ఆదేశించారు. ఆ సమీపంలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన నార్త్ జోన్ కార్యాలయంలో అన్ని విభాగాలను , నియమించిన అధికారులు, ఉద్యోగుల కేటాయింపును పరిశీలించి , విధులకు కావలసిన ఫర్నిచర్, స్టేషనరీ, లైటింగ్ ,ఫ్యాన్స్ ,నేమ్ బోర్డ్స్, ఎంట్రెన్స్ గ్లో సైన్ బోర్డ్ ,కంప్యూటర్ సిస్టమ్స్, టేబుల్స్, చైర్స్ ,వీడియో కాన్ఫరెన్స్ సిస్టం, పార్కింగ్ స్పేస్ ,ల్యాండ్ స్కేప్ తదితర అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి కార్యాచరణకు సిద్ధం చేయాలని ప్రధాన ఇంజనీర్ కు, జోనల్ కమిషనర్ బి.రాము కు ఆదేశించారు. అనంతరం ఎన్.ఎ.డి. కొత్త రోడ్డు సమీపంలో వెస్ట్ జోన్ కార్యాలయం ( ప్రస్తుతం జోన్ 5 జ్ఞానాపురం కార్యాలయం) శాశ్వతంగా ఏర్పాటు చేసుకునేందుకు అనువైన స్థల పరిశీలన చేయాలని జోనల్ కమిషనర్ బి. రాముకు ఆదేశించారు. అనంతరం 85వ వార్డులో రాజీవ్ గాంధీ కళ్యాణ మండపాన్ని పరిశీలించి నూతనంగా ఏర్పాటు చేసిన అగనంపూడి జోన్ కార్యాలయాన్ని తాత్కాలికంగా స్టేడియంలో ఏర్పాటు చేసేందుకు పెయింటింగ్ వేసి,అన్ని మౌలిక సదుపాయాలతో డిసెంబర్ 15 నాటికి జోనల్ కార్యాలయం కార్యాచరణకు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావుకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్ శేషాద్రి, పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు పద్మావతి, తారా ప్రసన్న ,దిలీప్ , ఎం.ఆర్.ఎస్. అప్పారావు, ఉపకార్య నిర్వహక ఇంజనీరు భరణి కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకట్రావు, సహాయక వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఏపీడి పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలి

## సఫాయి కర్మచారీలకు ఉపాధి శిక్షణ ఇవ్వాలి, పారిశుద్ధ్య కార్మికులకు తోడ్పాటు అందించాలి

## జిల్లా విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో అధికారులు, పోలీసులు ప్రత్యేక చొరవ చూపాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సాయం తీసుకొని త్వరగా ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం సాయంత్రం జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు, సీపీ శంఖబ్రత బాగ్చీలతో కలిసి ఆయన పాల్గొన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై అధికారులను ఆరా తీశారు. విచారణ పూర్తయిన కేసుల్లో పీపీల సాయం తీసుకొని ముందుకు సాగాలని, విచారణ దశలో ఉన్నవాటిలో వేగం పెంచాలని సూచించారు. విచారణ దశలో 113, పెండింగ్ ట్రయిల్ లో 689 కేసుల విషయంలో అధికారులు, పీపీలు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. బాధితులకు నిర్ణీత కాలంలో నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ, దర్యాప్తు విషయంలో జాగ్రత్త వహించాలని, బాధితులకు అండగా నిలవాలని పేర్కొన్నారు.

**సఫాయి కర్మచారీలకు, వారి కుటుంబ సభ్యులకు ఉపాధి శిక్షణ**

సఫాయి కర్మచారీలుగా పని చేసిన వారికి, వారి కుటుంబ సభ్యులకు ఉపాధి శిక్షణ అందించాలని, తద్వారా స్వయం ఉపాధి లేదా కంపెనీల్లో ఉద్యోగావకాలు కల్పించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. వీరిని గుర్తించేందుకు ఇప్పటికే నిర్వహించిన సర్వే వివరాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరితగతిన వీరందరికీ సెమ్స్, జిల్లా నైపుణ్య సంస్థల ద్వారా శిక్షణ ఇప్పించాలని సూచించారు. రైల్వే సంస్థలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల స్థితిగతులపై ప్రత్యేక పరిశీలన చేయాలని చెప్పారు. రుణ సదుపాయం కల్పనలో, గృహ నిర్మాణ పథకాల్లో ప్రాధాన్యత ఇచ్చి సహకరించాలన్నారు. పని ప్రాంతాల్లో వారికి ప్రత్యేక వసతులు కల్పించాలని చెప్పారు. రైల్వే పరిధిలో సఫాయి కర్మచారీల సమస్యలపై సభ్యులు కొన్ని సమస్యలను ప్రస్తావించగా సానుకూలంగా స్పందించి చర్యలకు ఉప క్రమించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 37వ వార్డులో సులభ్ కాంప్లెక్స్ నిర్వహణ అధ్వానంగా ఉందని, నీరు లేదని కమిటీ సభ్యుడు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన నగర పరిధిలోని అన్ని సులభ్ కాంప్లెక్సులను పరిశీలించాలని, రన్నింగ్ వాటర్ ఏర్పాటు చేయాలని జీవీఎంసీ అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల్లో మరుగుదొడ్ల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. సమావేశాల్లో పండుల రవీంద్రబాబు, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, డీసీపీలు మణికంఠ, మేరీ ప్రశాంతి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కె. రామారావు, ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, విశాఖ ఆర్డీవో సుధాసాగర్, పలువురు ఏసీపీలు, వివిధ విభాగాల అధికారులు, కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, రాంబాబు, ఆంజనేయ, మాలతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటిల్లో బంగారు పాతకం సాధించిన సంగివలస ఎం.వెంకట పవన్ సతీష్ కుమార్




**తగరపువలస, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

తగరపువలస కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ వాకో ఇండియా ఆధ్వర్యంలో ముంబై ఈస్ట్ అందేరి ఇండోర్ స్టేడియంలోఇటీవల జరిగిన ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటిల్లో సంగివలస కి చెందిన ఎం.వెంకట పవన్ సతీష్ కుమార్ కు 51-53 కిలోల విభాగములో బంగారు పతకం టైటిల్ ను గెలుచుకొని సత్తా చాటారు. ఈ టోర్నమెంట్ గెలుపుతో పవన్ సతీష్ వచ్చే సంవత్సరం జరగబోయే ఇంటర్నేషనల్ పోటీలలకు ఎంపిక అవ్వడం విశేషం. డాక్టర్ ఇలైటి డైగ్నోష్టిక్స్ గోపాలపట్నం రెడీయాలజీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న తనకు డా.త్రిపుర తోటి ఉద్యోగులు ప్రోత్సాహం అందించి తన విజయానికి సాయపడ్డారు. డాక్టర్ .ఇలైటి డైగ్నోష్టిక్స్ యాజమాన్యం తన విజయానికి అభినందించారు.

# టిడిపిలో భారీగా చేరికలు

**అరకు, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

టిడిపితోనే గిరిజనులకు రక్షణ, కొత్తూరు పంచాయతీ లో వైసీపి నాయకుడు భీమవరపు గంగులు 100మంది అనుచరులతో టీడీపి లో చేరిక తెలుగుదేశంతోనే ఆదివాసీలకు రక్షణని ఆ పార్టీ అరకు పరిశీలకులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ , టిడిపి అరకు ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొన్ను అన్నారు. అనంతగిరి మండలం కొత్తపల్లి పంచాయతీలో వైఎస్ఆర్సిపి నాయకులు భీమవరపు గంగులతో కలిపి 100 మందికి పైగా తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు సివేరి సుబ్బారావు ఆధ్వర్యంలో చేరిన వీరందరికీ శివరామకృష్ణ, దొన్ను దొర టిడిపి కండువాలు వేసి సాదరంగా పార్టీలో పార్టీ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సుస్థిరమైన అభివృద్ధికి ప్రతీక ప్రతిఅభివృద్ధికి అని చెప్పారు. పేదల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే ముడిపడి ఉందని బడుగు, బలహీన వర్గాలను ఆదరించేది ఆ పార్టీ మాత్రమేనని ప్రజలంతా విశ్వసిస్తున్నారన్నారు. ఈరోజు చంద్రబాబు నాయుడు పాలనా దక్షతకు ఆకర్షితులై వేలాది మంది తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణతో కూడిందని భారత దేశంలోనే ఇటువంటి పార్టీ ఉండదన్నారు. అటువంటి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి శు భాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారు పల్లి గౌరమ్మ, కపాటి అన్నపూర్ణ, కించె రాములమ్మ, కపాటి అన్నపూర్ణ, సొంటెరి రాము, వంతల అప్పల నరసమ్మ, పల్లి నాగమణి, గుద్దెలా స్వర్ణలత పడాల సంతోషి, మక్కి కర్రమ్మ, చూర గంగమ్మ, శిరగం రాదా, పి భవాని, పి వరలక్ష్మి,ముక్క వెంకటరమణ, గమ్మెల సన్యాసమ్మ,పల్లి దొరబాబు, కొర్ర సుబ్బారావు, కొండ కిరణ్ భీమవరపు వినయ్,భీమవరపు సుధీర్, శిరగం కొండలరావు, భీమవరపు లలిత,కొటియాడ సత్యం, కొటియాడ దేముడు, కే కుమార్, గద్దల సింహాచలం ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోవేరీ సుబ్బారావు, ఉపాధ్యక్షులు మజ్జి భీమరాజు, తెలుగు యువత మండల అధ్యక్షులు డుంబరి శ్యామ్, అరకువేలి ఏ ఎమ్ సీ చైర్మన్ బోరిబోరి లక్ష్మీ, ఎన్ ఆర్ పురం సర్పంచ్ బద్నాయిక్ రామయ్య మాజీ మండల అధ్యక్షులు,శెట్టి బాబురావు అరకు నియోజకవర్గ అధ్యక్షులు నాయుడు, తెలుగు మహిళ అరకు నియోజకవర్గ ఉపాధ్యక్షులు తడబారీకి ముత్యాలమ్మ,గరుగుబిల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ఇంటి సూర్య నారాయణ, గుమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు పాడి నాగేశ్వర రావు, గుమ్మకోట గ్రామ కమిటీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి చిన్నబాబు, సన్నిబాబు కొత్తూరు గ్రామ కమిటీ, ప్రధాన కార్యదర్శి సారా చంద్రయ్య కాశీపట్నం, గ్రామ కమిటీ అధ్యక్షులు అంగరయ్య పెద్దబిడ్డ గ్రామ కమిటీ,అధ్యక్షులు ఏడే నాగరాజు,క్లస్టర్ ఇన్చార్జి పాంగి సందీప్, బిడ్డ మహేష్ ఏ ఎమ్ సీ డైరెక్టర్ కృపానందం బూత్ ఇంచార్జి వెంకటేష్ తెలుగు రైతు సంఘం అధ్యక్షులు సోవేరు వెంకటరావు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శంకర్ రావు కొండిబ గ్రామ కమిటీ అధ్యక్షులు కొర్ర అప్పన్న సీనియర్ నాయకులు జాకెరు అప్పాలకొండ రామయ్య దొర పెదలబుడు ఎంపీటీసీ భీమరాజు యువనాయకులు కిల్లో శ్యామ్ మండల కమిటీ ట్రెజరీ వంతల రామన్న ఎగుశోభ గ్రామ కమిటీ సిరుకోడి ధర్మాన, కార్యదర్శి మధు జమ్మన దొర, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పూజారి సోములు, కృష్ణ, జయరాజ్, దేముడు, మడగడ మాజీ సూపర్ ఎంపీటీసీ వంతల వెంకటరావు మడగడ యువనాయకులు రామచందర్ బొండం గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు సుంకరి జంపన్న సుంకరమెట్ట గ్రామ కమిటీ అధ్యక్షులు కొర్ర సంజీవ కుమార్ మాజీ ఎంపీటీసీ మాదల కన్నయ్య, టీ ఎన్ యస్ యఫ్ అరకు నియోజకవర్గ అధ్యక్షులు పెట్టేలి బాలుదొర, ప్రధాన కార్యదర్శి కిల్లో సిద్దేశ్వర రావు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోగ్లీ సినిమా తప్పకుండా అందరికి నచ్చుతుంది..

**ః ప్రేమ, పోరాటాల కలబోత..మోగ్లీ (2025)**

**ః హీరో రోషన్ కనకాల**





**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

యువ సంచలనం రోషన్ కనకాల హీరోగా, విభిన్న దర్శకుడు సందీప్ రాజ్ తెరకెక్కించిన 'మోగ్లీ (2025)' చిత్రం విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది. డిసెంబర్ 12న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా, చిత్ర యూనిట్ ఈరోజు విశాఖపట్నంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ చిత్రంలో ప్రేమలోని నూతన కోణాన్ని చూపించబోతున్నట్లు యూనిట్ తెలిపింది. హీరో రోషన్ కనకాల మాట్లాడుతూ.. "మా 'మోగ్లీ' సినిమా ఒక యూనిక్ ఫిల్మ్. ఒక సాధారణ యువకుడిగా, నేను నా పాత్ర కోసం చాలా పరిశోధన చేశాను. ఈ కథ ప్రేక్షకులను వారి మొదటి ప్రేమ జ్ఞాపకాలకు తీసుకెళ్తుంది. ముఖ్యంగా, దర్శకుడు సందీప్ రాజ్ విజన్‌కు ధన్యవాదాలు. ఈ సినిమా విజయంపై మేము చాలా నమ్మకంతో ఉన్నాము. ప్రతి ఒక్కరూ థియేటర్‌లో చూసి, మంచి సినిమాను ఆదరించాలని కోరుకుంటున్నాను. కథ చాలా డిఫరెంట్ గా ఉంటుంది.. ఓ కొత్త ప్రేమ కథని అందరూ చూడబోతున్నారు అన్నారు.. విశాఖపట్నం పాడేరు, పార్వతీపురం దీని చుట్టూ ఉన్న ఏరియాలోనే ఎక్కువ షూటింగ్ జరిగింది. ఈ సినిమాలో హర్ష కామెడీ, కాళ భైరవ మ్యూజిక్ హైలైట్‌గా నిలుస్తాయి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మాపై ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు. 'మోగ్లీ' అనేది కేవలం సినిమా కాదు, యువత ఫీల్ అయ్యే కథ. ఇదొక ప్రేమ యుద్ధం అని డిసెంబర్ 12న గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది." అని అందరూ ఆదరించాలని కోరారు..విశాఖపట్నం అంటే తమకి సెంటిమెంట్ అని అందుకే ప్రమోషన్ విశాఖ నుండే ప్రారంభించాం అన్నారు.. అనంతరం హీరోయిన్ సాక్షి మాట్లాడుతూ ?"విశాఖపట్నం నాకు చాలా ఇష్టమైన ప్లేస్. మా 'మోగ్లీ' ప్రమోషన్స్ ఇక్కడ మొదలవడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో నాది డెఫ్ అండ్ మ్యూట్ అయిన అమ్మాయి పాత్ర. మాటలు లేకపోయినా, కళ్లతోనే భావాలను పలికించాల్సి వచ్చింది. ఇది నాకు చాలా ఛాలెంజింగ్ రోల్. రోషన్, సందీప్ గారు చాలా సపోర్ట్ చేశారు. ట్రైలర్‌లో చూసిన ఇంటెన్సిటీతో పాటు, సినిమాలో అందమైన లవ్ స్టోరీ మరియు గొప్ప ఎమోషన్ ఉంటుంది." అన్నారు. కమెడియన్ హర్ష చెముడు మాట్లాడుతూ "నేను చేసిన కామెడీ పాత్ర ఈ సినిమాలో చాలా కీలకం. కేవలం నవ్వించడం కోసమే కాకుండా, హీరో రోషన్ జర్నీలో నా పాత్ర ఒక బ్రిడ్జ్ లాగా ఉంటుంది. ఈ సినిమా కథ చాలా సీరియస్‌గా ఉంటుంది, దానికి తగ్గట్టుగా నా పాత్ర ద్వారా కామెడీ డోస్ కొంచెం లైట్ చేస్తుంది. చాలా మంచి కథ కుదిరింది. డైరెక్టర్ సందీప్ రాజ్ గారు నా పాత్రను చాలా బాగా డిజైన్ చేశారు. తప్పకుండా థియేటర్లలో నవ్వుకుంటారు, అలాగే ఏడుస్తారు కూడా."అంత బావుంటుంది సినిమా అన్నారు. ఈ కార్యక్రమంలో హీరో రోషన్ కనకాల, హీరోయిన్ సాక్షి కమెడియన్ హర్ష చెముడు పాల్గొన్నారు.

# రోడ్ ఆక్రమణ తొలగింపు బాధితులకు పునరావాసం కల్పించండి



**తగరపువలస, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

స్థానిక తగరపువలస బైపాస్ విశాఖ పట్నం వెళ్లే రహదారి పక్కనరోడ్లు ఆక్రమించిన వారిని తొలగింపు బాధితులకు పునరావాసం కల్పించాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కమిషనర్ ను ఆదేశించారు.బుధవారం.గంటా శ్రీనివాసరావు రెండో వార్డు సంఘీ వలస చెరువు పక్కన బాధితులు అనుమతి లేకుండా వేసిన దుకాణాలు. ఎమ్మెల్యే పరిశీలించారు. రోడ్డు విస్తరణ లో నష్టపోయిన 12మంది భాదితులు చెరువు పక్కన దుకాణాలు వేసుకున్నారు. దుకాణాలు రోడ్లు కు ఆటంకంగా ఉండడం వలన హైవే అథారిటీ.జీ.వి.ఎం.సి అధికారులు బడ్డీకొట్టు లు తొలగింపు నకు సిద్ధమైనారు. దీంతో అక్కరమని మంగరాజు నాయకత్వంలో బాధితులు తొలగింపు అడ్డుకునే ప్రయత్నం చేశారు. వార్డు కార్పొరేటర్ గాడ్ చిన్ని కుమారీ లక్ష్మి చేరుకుని భాదితులు సమస్య వివరించారు . హైవే పక్కన దుకాణాల అనుమతించమని గంటా చెప్పారు.తగరపువలస లో మరో ప్రాంతంలో స్తలం కేటాయించాలి అని బాధితులు డిమాండ్ చేశారు. గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల తో వ్యాపారం చేస్తారని ప్రశ్నించారు. నిజమైన బాధితుల్ని గుర్తించి వారికి మాత్రమే అనుమతి కల్పించాలని రోడ్డు పక్క మొత్తం బడ్డీలను తొలగించాలని చెప్పారు. మరోచోట అవకాశం కల్పించాలని కోరారు. బాధితుల్లో ఎక్కువ టీ.డి.పి వారు ఉన్నారని న్యాయం చేయాలని బాధితులు చెప్పారు. జీవీఎంసీ కమిషనర్ అయ్యప్ప నాయుడు. సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమలరావు. రెవెన్యూ అధికార్లు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం

**31వార్డు సంతకాల సేకరణలో హాజరైన వాసుపల్లి**







**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ, డిసెంబర్ 03**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ( రచ్చబండ) కోటి సంతకాల సేకరణ కార్యక్రమం 31 వార్డు అధ్యక్షుడు దొడ్డి బాబు ఆనంద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ దక్షణ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, మేధావులు, ప్రజలు వద్ద నుండి సంతకాలు స్వీకరించారు. ఈసందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. దొంగ దెబ్బ కొట్టే విధంగా ప్రభుత్వ మెడికల్ కాలేజిలను ప్రైవేటు వ్యక్తులకు దారదత్తం చేయడం దుర్మార్గమన్నారు. ప్రజాభిప్రాయం లేకుండా ఒక కుట్రపూరిత నిర్ణయం ఈ కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఈ కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మహా ఉధృతంగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ బోలవరపు జాన్ వెస్లీ, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్, 37 వార్డ్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, 29వ వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు,పెంటకోట రాజు,గంట శ్రీను,లింగం శ్రీను,కాంద్రేగుల నాయుడు,బాబురావు,మోహన్,కుమార్,కొండా రామా ,దుర్గ,సత్య ,తణుకుళ్ళు, దినేష్,జయ దుర్గ,గోవింద్,పోలిపిల్లిఅప్పారావు,విజయ్ కుమార్,రామ్ మాస్టర్,నాయుడు, సౌత్ అనుబంధ సంఘాల అధ్యక్షులు వాసుపల్లి బంగారమ్మ, కొణతల కృష్ణవేణి,బేవార మహేష్,తాడి రవితేజ,ఆకుల శ్యామ్, అజయ్,తమినేని శ్రీను,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ దొంగలు అరెస్ట్

## 11 బైకులు స్వాధీనం






**పుల్లల చెరువు, డిసెంబర్ 03 ఇన్నర్ వ్యూ**

మండలంలో వరుసగా జరుగుతున్న మోటార్‌సైకిల్ దొంగతనాలకు చెక్ పెడుతూ పుల్లలచెరువు పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టి ఇద్దరు దొంగలను అరెస్టు చేశారు. మొత్తం 11 మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకోవడంతో కేసులకు సంబంధించి కీలక ముళ్లు విప్పబడ్డాయి.గత నెల 29న పుల్లలచెరువు బస్టాండ్‌లో నిలిపిన హీరో స్ప్లెండర్ (AP39EY3171) ను దొంగలు పారేశారు. ఫిర్యాదుపై Cr.No.86/2025 U/Sec 303(2) BNS కేసు నమోదు చేసిన ఎస్ఐ ఎల్.సంపత్ కుమార్ బృందం రహస్య సమాచారంతో దొంగల జాడను తేల్చింది. బుధ వారం ఉదయం 10.10 గంటలకు ముటుకుల శివారులోని సంతాన వేణుగోపాలస్వామి గుడి వద్ద దొంగలను పట్టుకున్నారు.అరెస్ట్ అయిన దొంగలు చొప్పరపు వేణు (20)చొప్పరపు సన్నీ (25) ఇద్దరూ గణేశ్‌పాలెం, వినుకొండ మండలం, పల్నాడు జిల్లా – కూలీలు.వారి వద్ద నుండి TS05EU9988 నంబరు కలిగిన బజాజ్ పల్సర్ ను స్వాధీనం చేశారు.

**ఇంటివద్ద దాచిన 10 బైకులు బయటకు**

వేగవంతమైన దర్యాప్తుతో పల్నాడు జిల్లా గణేశ్‌పాలెం గ్రామంలోని వీరి ఇంటి వద్ద దాచిన మరో 10 దొంగిలించిన బైకులు బయటపడ్డాయి. ఇవి పుల్లలచెరువు, యర్రగొండపాలెం, దొనకొండ, మార్కాపురం రూరల్, పాతగుంటూరు, పిడుగురాళ్ల, నాగార్జునసాగర్ పరిధిలో నమోదైన కేసులకు సంబంధించినవే.

**స్వాధీనం చేసిన వాహనాలు**

హీరో స్ప్లెండర్ – AP39EY3171. హోండా షైన్ – AP39DV6907
హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ – AP39BA7398
బజాజ్ పల్సర్ – AP39HG9073
హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ – AP27BR5923
బజాజ్ పల్సర్ – AP39FU5212
హోండా షైన్ – AP07CQ8196
బజాజ్ పల్సర్ – AP39JX9798
హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ – AP07CJ9083
హీరో గ్లామర్ – (రిజిస్ట్రేషన్ అందుబాటులో లేదు)
బజాజ్ పల్సర్ – TS05EU9988
వాహనాల మొత్తం విలువ: రూ.10,00,000/-

**పోలీసులకు అభినందనలు..:** యర్రగొండపాలెం సీఐ కె.అజయ్ కుమార్ నేతృత్వంలో ఎస్ఐ సంపత్ కుమార్, హెచ్-806, పిసి రమేష్, అరుణ్ కుమార్, వీరాంజనేయులు, వేణు, కాశీ బాబు, %కస్త్ర% సత్యనారాయణ కేసును పట్టు దొరికేలా చేశారు.వారి సేవలను ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డీఎస్పీ నాగరాజు అభినందించారు. ఈ

# రోడ్డు నిర్మాణానికి దామచర్ల ఆదేశం

**– నష్ట పోయే వారికి టి డి ఆర్ బాండ్ల రూపంలో లబ్ధికి చర్యలు**



**ఒంగోలు, డిసెంబర్ 03 ఇన్నర్ వ్యూ**

ఆక్రమణలన్నీ తొలిగించి ప్రజలు నడవటానికి ఇబ్బంది లేకుండా 6 అడుగుల మేర రోడ్డును ఒక్క నెలలో పూర్తి చేసి ప్రజలకు నడక మార్గం కల్పించాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక 21వ డివిజన్ ఎన్జీవో హో హోమ్ ప్రాంత ప్రజలు తమ నివాస ప్రాంతాలకు సరైన రోడ్డు వసతి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే ఆయన క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. రోడ్డు ఏర్పాటు సందర్భంగా నివాసితులు ఎవరైనా నష్టపోతే వారికి టీడీఆర్ బాండ్లు రూపంలో లబ్ధి చేకూర్చాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరావు, డివిజన్ అధ్యక్షులు బాబురావు, కాశీరావు, పొన్నారసు మురళి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ప్రసంగాన్ని లైవ్ లో వీక్షించిన చెరుకుపల్లి వెంకటరెడ్డి, శ్రీనివాస్ వర్మ



**సి ఎస్ పురం, డిసెంబర్ 03 ఇన్నర్ వ్యూ**

మండలంలోని చింతపూడి రైతు సేవా కేంద్రంలో బుధవారం నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని రైతులు,అధికారులు మరియు కదిరి బాబురావు వ్యవసాయ ఉద్యాన కళాశాల విద్యార్థులతో కలిసి మండల సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి నాయకులు శ్రీనివాస వర్మ లైవ్ లో వీక్షించారు. కార్యక్రమంలో కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాల విద్యార్థులు రైతులతో అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ముఖ్యమంత్రి ప్రకటించిన పథకాలు, రైతు సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతు రంగాన్ని బలోపేతం చేయడంలో ప్రభుత్వ లక్ష్యాలను వివరించి ఇటువంటి కార్యక్రమాలు రైతులకు ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి పి మధుబాబు, గ్రామ ఉద్యాన సహాయకులు పి రమ్య మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రైతులకు శిక్షణ కార్యక్రమాలు

## ఏవో షేక్. మహమ్మద్



**కంభం, డిసెంబర్ 03 ఇన్నర్ వ్యూ**

పంట కోతలు అనంతరం వ్యవసాయ ఉత్పత్తులపై రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.కంభం మండలం తురిమెళ్ళ లో మండల వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సుభద్ర అధ్యక్షతన జాతీయ ఆహార భద్రత మరియు పోషణ మిషన్ కింద పంట కోతల అనంతరం వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు అనే అంశంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కె.మానస హాజరై వివిధ పంటలలో కోతనంతరం తీసుకోవలసిన చర్యలు వివిధ వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు ఎలా చేయాలో రైతులకు వివరించారు. కందులను నేరుగా మార్కెట్లో అమ్మేదానికంటే దానికి విలువ జోడించి పప్పుగా మార్చి కందిపప్పును మార్కెట్లో అమ్మితే దానికి విలువ అధికంగా ఉంటుంది, అలాగే ఎండుమిరపను కాయలుగా అమ్మే కంటే కారంగా మార్చి మార్కెట్లో అమ్మినట్లయితే అధికంగా ఆదాయం పొందే అవకాశం ఉంది, అలా చేయాలంటే రైతులు రైతు ఉత్పత్తి దారుల గ్రూపులుగా ఏర్పడి దానికి సంబంధించిన యంత్రాలను ఏర్పాటు చేసుకున్నట్లయితే రైతులకు లాభదాయకంగా ఉంటుంది అని తెలియజేశారు. వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్ మాట్లాడుతూ శాస్త్రవేత్త తెలిపినట్లు రైతులందరూ తమ కుటుంబ అవసరాల మేరకు వ్యవసాయ ఉత్పత్తులను వాడుకొనగా మిగిలిన ఉత్పత్తులను, విలువలను జోడించి మార్కెట్ చేసుకున్నట్లయితే అధిక ఆదాయం పొందవచ్చని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరమ్మ, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పొదిలికొండ విషయంలో ఎటువంటి రాద్ధాంతం చేయవద్దు

**ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



**పొదిలి, డిసెంబర్ 03 ఇన్నర్ వ్యూ**

పొదిలి కొండ విషయంలో ఎటువంటి రాద్ధాంతం అవసరం లేదని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు. బుధవారం నాడు ఆయన పొదిలిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయంపై స్పష్టత ఇచ్చారు. పొదిలి కొండపైన వెలసి ఉన్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మర్రిపూడి లో విలీనం చేశారంటూ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారే తప్ప, ఇందులో ఏమాత్రం నిజం లేదని ఎమ్మెల్యే కందుల కొట్టి పారేశారు. మృదుల గిరి పరిరక్షణ సమితి పేరుతో కొందరు అనవసరమైన సమస్యలు సృష్టిస్తున్నారని కొందరు సృష్టిస్తున్నారని ఆయన ఆక్షేపించారు. పృదులగిరి పరిరక్షణ సమితి పేరుతో ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదని ఎమ్మెల్యే కందుల చెప్పారు. పొదిలికొండ పరిస్థితి మామూలుగానే ఉందని, ఈ విషయంలో ఎవ్వరు ఎటువంటి ఆందోళనలు చెందాల్సిన పనిలేదని ఎమ్మెల్యే కందుల చెప్పారు. బాధ్యత గల శాసనసభ్యులుగా రాబోయే కాలంలో తన నియోజకవర్గంలో 5000 మందికి ఉద్యోగాలు ఇప్పించడంతోపాటు, 30 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఎమ్మెల్యే కందుల భరోసా ఇచ్చారు. ఇటీవల కురిసిన తుఫాన్ భారీ వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు కనీసం పరామర్శించని వారు కోటి సంతకాల పేరుతో బజార్లలో తిరగడం ఎంత మాత్రం సమంజసం అని ఎమ్మెల్యే కందుల ప్రశ్నించారు. మార్కాపురం ను జిల్లాగా మార్చడం తమ ప్రభుత్వ గొప్పతనంగా ఎమ్మెల్యే కందుల చెప్పుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు ఎందుకు ఈ విధంగా కృషి చేయలేదని ఎమ్మెల్యే కందుల సూటిగా ప్రశ్నించారు. పొదిలి చెరువుల విషయంలో వైకాపా నాయకులు ఏమి చేశారో చెప్పాలని ఎమ్మెల్యే కందుల నిలదీశారు. వైకాపా ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పిన విధానాన్ని గమనించుకొని ఆ పార్టీ నాయకులు ఇప్పటికైనా తమ వైఖరిని మార్చుకొని, ప్రజా సమస్యల గురించి పట్టించుకోవాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హితువు పలికారు.

# కేంద్ర రాష్ట్ర పథకాలు అర్హులకు అందాలి

**నియోజకవర్గం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు**



**యర్రగొండపాలెం, డిసెంబర్ 03 ఇన్నర్ వ్యూ**

బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నా పథకాలు ప్రజలకు తెలియాలని,అధికారులు ఆ దిశగా కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.బుధవారం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో డిఆర్డిఎ,వెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ సమీక్ష సమావేశంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ, నియోజకవర్గంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు డిపార్ట్మెంట్ పరిధిలో అందించే వడ్డీ లేని రుణాలను అందజేసి వారి అభివృద్ధికి పాటు పడాలని కోరారు. ప్రతి ఒక్కరికి రుణాలు అందేలా చూడాలని, కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన అందించేందుకు కృషి చేస్తుందని, అధికారులు కూడా చిత్త శుద్ధితో ప్రజలకు సేవా చేయాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు, స్వావాలంబన సాధించేందుకు డ్వాక్రా గ్రూపులను బలోపేతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా డి ఆర్డిఎ, పి డి,టీ నారాయణ, ఏ యం సి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి,బోగోలు వెంకట సుబ్బారెడ్డి, మంత్రునాయక్ వెలుగు, డ్వాక్రా అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో శ్రీవారి దర్శనానికి భక్తులకు అనుమతి

**– శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి**

**ఒంగోలు, డిసెంబర్ 03 ఇన్నర్ వ్యూ**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరు మంజనం (ఆలయ శుద్ధి) కార్యక్రమాన్ని బుధ వారం నిర్వహించారు. ఆలయంతో పాటు గర్భ గుడిని బాహ్య పరిసరాలను వస్తు సామాగ్రిని పాత్రలను దేవతామూర్తులను శుభ్రం చేశారు, శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి... ధర్మ కర్తల మండలి ప్రతినిధులు పర్యవేక్షించారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి భక్తులను యధావిధిగా శ్రీవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుందని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడించారు.



# మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**రైతులకు భరోసా కల్పించిన అధికారులు**

**కనీస మద్దతు ధరతో వరి కొనుగోలు -6 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు చెల్లింపు**



**త్రిపురాంతకం, డిసెంబర్ 03 (ప్రజా ఫోకస్)**

త్రిపురాంతకం మండలం ఎండూరివారి పాలెం గ్రామం లో రైతుసేవా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఓపెన్ చెయ్యటం జరిగింది, త్రిపురాంతకం మండలం లో దుపాడు -1,త్రిపురాంతకం, వెల్లంపల్లి, విశ్వనాధపురం, కంకణాలపల్లి, ఎండూరి వారిపాలెం, పాత అన్నసముద్రం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో వున్నాయి, గౌరవ జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు ఈ రోజు ఎండూరివారి పాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఓపెన్ చేయ్యటం జరిగింది వరి కనీస మద్దతు ధర గ్రేడ్ 'ఏ 'రకము క్వింట (100) 2389/-రూపాయలు, 75 కేజీల బస్తా 1792/- రూపాయలు మరియు గ్రేడ్ 'బి 'రకము క్వింట(100)2369/-రూపాయలు మరియు 75 కేజీల బస్తా 1777/- రూపాయలు కావున రైతులందరు ధాన్యం కొనుగోలు కేంద్రాలద్వార వరి ధాన్యం అమ్మోకోవాలని దళారీ చేతుల్లో మోసపోవద్దు అని కోరుతున్నాం ధాన్యం కొన్న 6 గంటలకే రైతు అకౌంట్ నగదు డబ్బులు జమ చెయ్యటం జరుగుతుంది ఈ కార్యక్రమం లో ఆర్డీవో మార్కాపురం వెంకట శివ రామక్రిష్ణ రెడ్డి చెప్పటం జరిగింది, ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం తాసిల్దార్ క్రిష్ణ మోహన్ , మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి. సంగమేశ్వర రెడ్డి , మండలం టీడీపీ పార్టీఅధ్యక్షులు మేకల వలరాజు యాదవ్ మరియు పిఎసిఎస్ సభ్యులు గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# జి జి హెచ్‌లో పారిశుధ్య లోపాలను వారంలోగా సరిదిద్దాలి

**– శానిటేషన్ ఏజన్సీ వారికి డి ఆర్ ఓ ఓబులేసు ఆదేశం**



**ఒంగోలు, డిసెంబర్ 03 ఇన్నర్ వ్యూ**

జి జి హెచ్ లో పారిశుద్ధ్యం లో లోపాలను వారం లోపు పూర్తి స్థాయి లో సరిదిద్దాలని, ఎం ఓ యూ ప్రకారం అన్ని రకాల సదుపాయాలు సమకూర్చుకోవాలని డి ఆర్వో ఓబులేసు శానిటేషన్ ఏజెన్సీ వారిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జి జి హెచ్ లో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల పై కమిటీ సభ్యులు డి ఆర్వో, జి జి హెచ్ సూపరెంటెండెట్ జిల్లా వైద్య అధికారి, మునిసిపల్, ఏపీఎంసీడీసీ , అధికారులతో కూడిన కమిటీ జి జి హెచ్ సూపరెంటెండెంట్ ఛాంబర్ లో సమావేశం అయ్యారు. ఈ నెల 24 న తొలిసారి కమిటీ జి జి హెచ్ లో పరిశీలన చేసింది. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటీవల తీసుకున్న చర్యలు, తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు చర్చించారు. ఏజెన్సీ ప్రతినిధుల నుంచి ఎం ఓ యూ ప్రకారం సమకూర్చుకున్న పరికరాలు, మానవ వనరుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. కొంత మేరకు మాత్రమే పరికరాలు, ఇతర సదుపాయాలు సమకూర్చుకున్నామని కొద్ది రోజుల్లో పూర్తి స్థాయి లో సామాగ్రి అందుబాటులోకి వస్తుందని అధికారులకు వివరించారు. 15 ఏళ్లగా డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యం చేసారని వాటి పూర్తి స్థాయి మరమ్మతులకు సమయం పడుతుందని ఏజెన్సీ సిబ్బంది తెలిపారు. మరో వారంలో కమిటీ సమావేశం అవుతుందని ఆ లోపు కమిటీ సూచించిన మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశం జి జి హెచ్ సూపరింటెండెంట్ డా. మాణిక్య రావు,జిల్లా వైద్య శాఖ అధికారి డా. వెంకటేశ్వర్లు,అడిషనల్ డైరెక్టర్ జి జి హెచ్ అనిల్ కుమార్ రెడ్డి, ఏపీఎంసీడీసీ ఇంజనీరింగ్ అధికారులు, మునిసిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డా.మాధవీ లత, తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు

## ఎంఈఓ రాజాల కొండారెడ్డి



**సి ఎస్ పురం, డిసెంబర్ 03 ఇన్నర్ వ్యూ**

విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం వివిధ ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సి ఎస్ పురం ఎస్టి ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు పోటీలు కార్యక్రమాలు నిర్వహించారు భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు విద్యాబోధనతో పాటు అనేక రకాలు ప్రోత్సాహకాలు, రాయితీలు అందిస్తున్నామన్నారు. భవిత కేంద్రానికి రాలేని వారికి శనివారం రోజు ఇంటి వద్దే విద్య ఫిజియోథెరపీ వంటి సేవలు అందుతున్నాయన్నారు. మంచి భవిష్యత్తు కోసం దివ్యాంగులకు భవిత కేంద్రాలు వరం వంటివి అన్నారు. ప్రభుత్వం తాజాగా ఆటీజం కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని దేశంలో మరే రాష్ట్రం లో కూడా ఆటీజం కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు భోజనం ప్లేట్లు, టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మన్నేపల్లి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు ఆంటోనీ, ఇండ్ల శ్రీను,కేతనబోయిన పెద్దన్న, భవిత సెంటర్ టీచర్ వేల్పుల వెంకట్రావు ప్రతిభావంతుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పెళ్లి తర్వాతా రకుల్ కెరీర్ ఏం మార్లేదు!



రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు సినిమాలకు దూరమై నాలుగేళ్లవుతుంది. %-%కొండపొలం%-% తర్వాత అమ్మడు పూర్తిగా హిందీకే పరిమితమైంది. అక్కడ అవకాశాలకు కొదవలేదు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుంది. జయాపజయాలతో సంబంధం లేకుండా ప్రయాణం సాగిస్తుంది. హిట్లు కంటే ప్లాపు లే ఎక్కువ కనిపిస్తున్నాయి. మరి నటిగానైనా మార్క్ వేసిందా? అంటే! ఆ రేంజ్ పెర్ఫార్మెన్స్ ఏ సినిమాలోనూ ఇవ్వలేదు. ఖాళీ లేకుండా సినిమాలు చేస్తుందనే మాట తప్ప? అంతకు మించి ఇప్పటి వరకూ హిందీలో రకుల్ సాధించింది ఏం లేదు.

**సక్సెస్ కు ఆమడ దూరంలో:**

గత ఏడాది ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. నిర్మాత జాగీభగ్నానీ తో ప్రేమ బంధానికి ఫుల్ స్టాప్ పెట్టి స్టాప్ పెట్టి ఓ ఇంటిదైంది. సాధారణంగా వివాహమైతే జీవితంలో కొత్తగా మార్పులొస్తాయంటారు. కెరీర్ మరింత గొప్పగా మారుతుందని అంటారు. కానీ రకుల్ విషయంలో అలాంటి అద్భుతాలేవి జరగలేదు. కేవలం ఛాన్సులు అందుకోవడం వరకే పరిమితమైంది తప్ప! సక్సెస్ కు మాత్రం ఇంకా దూరంలోనే ఉంది. 2026 ఫిబ్రవరికి రకుల్ కి పెళ్లై రెండేళ్లు పూర్తవుతుంది. మరి ఈ శుభ సందర్బంలో కొత్త మార్పు ఏదైనా చోటు చేసుకుంటుందేమో చూడాలి.

**ఆ సినిమా రిలీజ్ లేనట్లేనా:**

కానీ రకుల్ ప్రీత్ సింగ్ ఏడాది గ్రాఫ్ చూస్తే అవకాశాల పరంగానూ బాగా డౌన్ లో కనిపిస్తుంది. ద

ఈ ఏడాది అమ్మడు కేవలం రెండు సినిమాల్లోనే నటించింది. %-%మేరీ హాస్బెండ్ కీ బివీ%-% అనే చిత్రంలో నటించింది. అలాగే దేదే ప్యార్ దే 2 లోనూ నటించింది. ఈరెండు ఇప్పటికే రిలీజ్ అయ్యాయి. కానీ వాటి ఫలితాలు నిరాశపరిచాయి. %-%ఇండియన్ 3%-% లోనూ నటించింది. కానీ ఆ సినిమా ఇంత వరకూ రిలీజ్ కు నోచుకోలేదు. వాస్తవానికి ఏడాది ఆరంభంలోనే రిలీజ్ అవుతుందని ప్రచారం జరిగింది గానీ కొత్త ఏడాది వస్తున్నా? రిలీజ్ అవ్వలేదు.

**2026 లో రకుల్ జోరు తగ్గేనా?**

దీంతో రిలీజ్ అవుతుందా? లేదా? అన్న సందేహాలు మొదలయ్యాయి. దర్శకుడు శంకర్ వరుస పరాజయాల్లో ఉన్న నేపథ్యంలో రిలీజ్ చేస్తే సక్సెస్ అవుతుందా? లేదా? అన్న ఆందోళన కూడా నిర్మాతల్ని వెంటాడుతుంది. దీంతో సినిమా ల్యాబ్ కే పరిమితమైంది. ప్రస్తుతం రకుల్ చేతిలో ఉంది ఒకే ఒక్క చిత్రం. అదే %-%పతీ పత్నీ ఔర్ వాహ్ దూ%-% అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ కూడా నత్త నడకన జరుగుతోంది. అన్ని పనులు పూర్తిచేసుకుని వచ్చే ఏడాది రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. మరి కొత్త ప్రాజెక్ట్ ల సంగతేంటి? అంటే ఆ సన్నివేశం ఎక్కడా కనిపించలేదు.

# రాయ్‌పూర్‌లో పరుగుల వరద..

**శతక్కొట్టిన కోహ్లీ, రుతురాజ్.. దక్షిణాఫ్రికాకు భారీ లక్ష్యం**

**దక్షిణాఫ్రికాతో రెండో వన్డేలో సెంచరీల మోత**

**రికార్డు స్థాయిలో 53వ శతకం బాదిన విరాట్ కోహ్లీ**

**తొలి వన్డే సెంచరీ నమోదు చేసిన రుతురాజ్ గైక్వాడ్**

**చివర్లో మెరుపులు మెరిపించిన కెప్టెన్ కేఎల్ రాహుల్**

**దక్షిణాఫ్రికా ముందు 359 పరుగుల భారీ లక్ష్యం**



రాయ్‌పూర్‌లో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డేలో టీమిండియా బ్యాటర్లు పరుగుల వరద పారించారు. విరాట్ కోహ్లీ (102) తన రికార్డును మరింత మెరుగుపరుచుకుంటూ 53వ వన్డే సెంచరీ సాధించగా, యువ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ (105) తన కెరీర్‌లో తొలి వన్డే శతకాన్ని నమోదు చేశాడు. వీరిద్దరి అద్భుత ప్రదర్శనకు కేఎల్ రాహుల్ మెరుపు ఇన్నింగ్స్ తోడవడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 358 పరుగుల భారీ స్కోరు సాధించింది.టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కి దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్లు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరడంతో 62 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో క్రీజులో నిలిచిన విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ భారత ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. దక్షిణాఫ్రికా బౌలర్లను సమర్థంగా


ఎదుర్కొంటూ మూడో వికెట్‌కు 195 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు.శతకాలు పూర్తి చేసుకున్న తర్వాత వీరిద్దరూ స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. చివర్లో కేఎల్ రాహుల్ దూకుడును ప్రదర్శించాడు. కేవలం 43 బంతుల్లోనే 66 పరుగులు చేసి అజేయంగా నిలవడంతో భారత స్కోరు 350 మార్కును దాటింది. సఫారీ బౌలర్లలో మార్కో యన్సెన్ 2 వికెట్లు పడగొట్టగా... ఎంగిడి, బర్గర్ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్ గెలవాలంటే దక్షిణాఫ్రికా 359 పరుగులు చేయాలి. మూడు వన్డేల సిరీస్‌లో ఇప్పటికే భారత్ మొదటి వన్డేలో గెలిచి 1-0తో ఆధిక్యంలో ఉన్న విషయం తెలిసిందే.

# కోహ్లీ, రోహిత్ 2027 వరల్డ్‌కప్‌లో ఆడకపోతే సంతోషిస్తా: రహ్మనుల్లా గుర్బాజ్

**వారిద్దరూ లేకపోతే ప్రత్యర్థులకు గెలిచే అవకాశాలు మెరుగవుతాయన్న గుర్బాజ్**

**ఫామ్ కోల్పోయినప్పుడు విరాట్ కోహ్లీ సలహాలు తీసుకుంటానని వెల్లడి**

**ఇటీవల కోహ్లీ సలహాతోనే మరుసటి మ్యాచ్‌లో 90 పరుగులు చేశానన్న ఆఫ్ఘన్ వికెట్ కీపర్**



టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడకపోతేనే బాగుంటుందని ఆఫ్ఘనిస్థాన్ వికెట్ కీపర్ రహ్మనుల్లా గుర్బాజ్ సరదాగా వ్యాఖ్యానించాడు. వారిద్దరూ జట్టులో లేకపోతే ప్రత్యర్థి జట్లకు గెలిచే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని, అందుకే ఓ ఆఫ్ఘన్ ఆటగాడిగా తాను సంతోషిస్తానని అన్నాడు. కోహ్లీ, రోహిత్‌లను లెజెండ్స్‌గా అభివర్ణించిన గుర్బాజ్, వారిద్దరూ లేకుండా జట్టును ఊహించడం కష్టమని పేర్కొన్నాడు.ఐఎల్‌టీ20 టోర్నీ ప్రారంభానికి ముందు 'ఇండియా టుడే'తో ప్రత్యేకంగా మాట్లాడిన గుర్బాజ్ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఈ సందర్భంగా విరాట్, కోహ్లీతో తనకున్న అనుబంధాన్ని బయటపెట్టాడు. "నేను ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నప్పుడు లేదా ఏదైనా సలహా కావాలనుకున్నప్పుడు విరాట్ భాయ్‌కు ఫోన్ చేస్తాను. ఇటీవల నేను సరిగా పరుగులు చేయలేక ఇబ్బంది పడ్డాను. అప్పుడు ఆయనకు ఫోన్ చేసి మాట్లాడాను. ఆయన సలహా తీసుకున్న మరుసటి మ్యాచ్‌లోనే నేను 90కి పైగా పరుగులు చేశాను" అని వెల్లడించాడు.కోహ్లీ ఇచ్చే సలహా చాలా సింపుల్‌గా ఉంటుందని గుర్బాజ్ తెలిపాడు. "ఆటను ఎక్కువగా సంక్లిష్టం చేసుకోవద్దు, కష్టపడి ఆడుతూ ఆస్వాదించు అని ఆయన చెబుతారు. గత మూడేళ్లుగా నాకు ఎప్పుడు అవసరమైనా ఆయన అందుబాటులో ఉంటూ సహాయం చేస్తున్నారు" అని కోహ్లీపై ప్రశంసలు కురిపించాడు.

# హర్షిత్ రానా ఓవరాక్షన్‌కు ఐసీసీ సీరియస్ వార్నింగ్.. క్రమశిక్షణ తప్పినందుకు డీమెరిట్ పాయింట్



టీమిండియా యువ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రానా క్రమశిక్షణ తప్పాడు. తొలి వన్డేలో భాగంగా ఈ పేసర్ బ్రేవీస్ వికెట్ తీసిన తర్వాత చేసిన మితిమీరిన సెలబ్రేషన్ ఇందుకు కారణం. భారీ లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో సఫారీ చిచ్చర పిడుగు డేవాల్డ్ బ్రేవీస్ తనదైన శైలిలో కొన్ని బౌండరీలు కొట్టి ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లాడు. ఇన్నింగ్స్ 22 ఓవర్లో హర్షిత్ రానా బౌలింగ్ లో బ్రేవీస్ ఔటయ్యాడు. బౌండరీ దగ్గర గైక్వాడ్ కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కు చేరాడు. దీంతో రానా అత్యుత్సాహంతో బ్రేవీస్ ను చూస్తూ డ్రెస్సింగ్ రూమ్ వైపు వెళ్ళు అన్నట్టు హద్దులు మీరు సెలబ్రేషన్ చేసుకున్నాడు.

"రాంచీలో జరిగిన తొలి వన్డేలో సౌతాఫ్రికాపై విజయం సాధించిన తర్వాత భారత పేసర్ హర్షిత్ రాణా మందలింపు అందుకున్నాడు. హర్షిత్ ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5ని ఉల్లంఘించినట్లు తేలింది. 'అంతర్జాతీయ మ్యాచ్ సమయంలో బ్యాట్స్‌మన్ అవుట్ అయినప్పుడు అతనిని అవమానించేలా లేదా దూకుడుగా స్పందించినా.. లేకపోతే సైగలు చేసినా పనిష్ మెంట్ ఉంటుంది. హర్షిత్ ప్రోటీస్ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్‌ను ఔట్ చేసిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్ వైపు సైగ చేసినట్లు తేలింది. దీంతో తన క్రమశిక్షణ ఉల్లంఘించాడని ఒక డీమెరిట్ పాయింట్ ఇవ్వాల్సి వచ్చింది". అని ఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. . హర్షిత్ రానా హద్దులు దాటి సెలబ్రేషన్ చేసుకోవడం ఇదే తొలిసారి కాదు. ఐపీఎల్ 2024 సీజన్ లో రానా కేకేఆర్ తరపున ఆడుతూ సన్ రైజర్స్ బ్యాటర్ మయాంక్ అగర్వాల్ ను ఔట్ చేసి ఫ్లైయింగ్ కిస్ ఇస్తూ పెవిలియన్ కు వెళ్ళు అని ఓవరాక్షన్ చేశాడు. ఇదిలా ఉంటే.. సౌతాఫ్రికాతో ఇటీవలే జరిగిన తొలి వన్డేలో హర్షిత్ అద్భుతంగా రాణించాడు. 10 ఓవర్ల స్పెల్ లో 65 పరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లు తీసుకున్నాడు. ఒకే ఓవర్లో డికాక్, రికెల్ టన్ లను డకౌట్ చేశాడు. అంతేకాదు కీలక సమయంలో బ్రేవీస్ వికెట్ పడగొట్టి టీమిండియాకు బిగ్ రిలీఫ్ ఇచ్చాడు. ప్రస్తుతం సౌతాఫ్రికాతో టీమిండియా రెండో వన్డే ఆడుతోంది. ఈ మ్యాచ్ లో హర్షిత్ ప్లేయింగ్ 11 లో చోటు సంపాదించాడు.

Printed, Published and Owned by Mulakalapalli Raju, Published at: Plot No: 78, E. Bonangi Village, Paravada Post & mandal Anakaplli Dist-531021, Andhrapradesh.. Printing at : Sri Sai Ganga Printers and Publications, Flat No: 504, Bharat Towers, 5Th lane, Dwaraka Nagar, Visalhapatnam -530016, Andhrapradesh. RNI : APTEL: 16373
Editor : Mulakalapalli Raju e-mail: rajumds777@gmail.com, Moble:7997947777